అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 241 | 11-10-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

# హైదరాబాద్ అభివృద్ధికి ఏటా
# రూ.10 వేల కోట్లు

- మూసీ నది సుందరీకరణకు చిత్తశుద్ధితో ఉన్నాం
- అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రణాళికలు
- హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ
- మంచి ఫలితాలు ఇస్తున్న హైడ్రా
- హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క

వివరాలు 2 లో..

హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మార్చబోతున్నట్లు వివరించారు.





## బిసి రిజర్వేషన్లపై
# చిత్తశుద్ధిలేని కాంగ్రెస్

- ప్రజాక్షేత్రంలో పరువు తీసుకుంది
- బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్

కరీంనగర్, అక్షరకలం ప్రతినిధి

బీసీల పట్ల కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పరువు తీసుకుందన్నారు. కాంగ్రెస్ ఇంత మూర్ఖంగా వ్యవహరిస్తుందని ఎవరూ అనుకోలేదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి వంచించారని మం ఓడిపడ్డారు. కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చింది ఎవరో అర్థం కాలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగానికి సంబంధించినదన్నారు. రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే.. ఢిల్లీలో ధర్నా ఎందుకు చేశారో తెలియదన్నారు. కాంగ్రెస్ నేతలు చెంపలేసుకుని.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపించాలని పట్టుబడ్డారు. హామీ ఇచ్చే ముందు కేంద్రం లో ఏ పార్టీ అధికారంలో ఉందో తెలియదా అని ప్రశ్నించారు.



2 లో..

## బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

- 5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు
- భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా

# ఇంజనీరింగ్ కాలేజీలో భారీ చోరీ

రంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఓ ఇంజినీరింగ్ కాలేజీలో భారీ చోరీ జరిగింది. అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కాలేజీలో దుండగులు రూ.కోటి ఎత్తుకెళ్లారు. గుర్తించిన కాలేజీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. కాలేజీని పరిశీలించారు. కళాశాల పరిసరాల్లో సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ఈ ఘనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.





2 లో..

## బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి

బిల్లుకు అడ్డుపడిందే బిజెపి ..కూనంనేని



2 లో..

## అలకబూనిన అంజన్ కుమార్ యాదవ్

- బుజ్జగించిన కాంగ్రెస్ పెద్దలు
- కలసి పనిచేయాలని నిర్ణయం

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

- మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే
- జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం
- పార్టీ నేతల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్

2 లో..



# ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్

డ్రగ్స్‌ముఠా నుంచి 3కోట్ల హవాలా డబ్బు పట్టివేత

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ మరో ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. నైజీరియా డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్‌ను ఛేదించింది. డ్రగ్స్ దందాకు సంబంధించి రూ.3 కోట్ల హవాలా డబ్బును ముంబయిలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ముఠాల డబ్బు బదిలీ చేస్తున్న దగ్గారం ప్రజాపతి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు 25 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నకిలీ పాస్‌పోర్ట్‌లతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్ మనీ లాండరింగ్ చేస్తున్న కింగ్‌పిన్ దర్గారం ప్రజాపతిని ఈగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబైలో రూ.3 కోట్ల హవాలా డబ్బును ఈగల్ బృందం స్వాధీనం చేసుకుంది. నైజీరియా డ్రగ్ క్యారంటెల్‌కు డబ్బు సరఫరా చేసిన నెట్వర్క్‌ని పోలీసులు చాకచక్యంగా ఛేదించారు.



# డ్రగ్స్ కొన్నా, అమ్మినా ఇక అంతే..

## రాచకొండ సీపీ హెచ్చరిక

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

: రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. కోటి రూపాయల విలువ చేసే డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ గుట్టు రట్టుపై రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. డ్రగ్స్ అమ్ముతున్న లోకేష్ బరేత్‌ను (26) అరెస్ట్ చేశామని.. అతడు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వాడని తెలిపారు. ఈ కేసులో రెండో నిందితుడు జగదీష్ గుజ్జర్ అని.. అతడు కూడా రాజస్థానికి చెందిన వాడని.. ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. లోకేష్ బరేత్ 10వ తరగతి వరకు చదివి, టెక్స్టైల్ షాప్‌లో సేల్స్ బాయ్‌గా తరువాత డొమినోస్ పిజ్జాలో డెలివరీ బాయ్‌గా పనిచేశాడని తెలిపారు. తరువాత హౌస్ కీపింగ్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేశాడన్నారు. ఉదయ్‌పూర్‌లోని గోల్డెన్ పామ్ హోటల్‌లో మేనేజర్‌గా పనిచేశాడని.. మేనేజ్‌మెంట్ మార్పుల కారణంగా లోకేష్ బరేత్ ఉద్యోగం కోల్పోయినట్లు వెల్లడించారు. ఉద్యోగం లేకపోవడంతో జగదీష్ గుజ్జర్‌ను కలిశాడని.. అప్పటికే జగదీష్ గుజ్జర్ డ్రగ్స్ సరఫరా చేసేవాడన్నారు. జగదీష్ గుజ్జర్‌తో కలిసి అక్రమంగా ఓపియం రవాణా, విక్రయ వ్యాపారం ప్రారంభించాడన్నారు.



2 లో..

## అఫ్ఘన్ గడ్డపై భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

# బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

### 5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు

### భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగించింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మించాడు. ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకుగురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో, శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. కాగా, వీఆర్ ఇన్‌ఫ్రా పార్థసారథి, ఆయన కుమారుడు విజయ్ భార్గవా భూమిని కబ్జా చేసినట్టు తెలిసింది.

# బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి

### బిల్లుకు అడ్డుపడిందే బిజెపి అన్న కూనంనేని

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీసీ రిజర్వేషన్ల అంశంలో అసల దోషి బిజెపి అని సిపిఐ ఆరోపించింది. ఈ బిల్లును తొక్కి పెట్టడంలో బిజెపి పాత్ర ఉందన్నారు. దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వారికి కనీసం బాధ కూడా లేదని విమర్శించారు. ఇది ప్రభుత్వంపై ద్వేషమా.. బీసీలపై ప్రేమ లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి ఇప్పుడు సన్నాయి నొక్కులు ఎందుకన్నారు. బీసీ బిల్లుకు మేం మద్దతిచ్చాం.. కేసులో కూడా ఇంప్లీడ్ అయ్యాం. మీరెందుకు కాలేదని కూనంనేని ప్రశ్నించారు. సుప్రీంలో 50శాతం దాటొద్దని తీర్పు ఉంది. 9వ షెడ్యూల్‌లో పెట్టడం ద్వారా తమిళనాడులో ప్రత్యేక పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు అమలుచేశారు. రాజ్యాంగాన్ని సవరించే అవకాశం కేంద్రానికి ఉన్నా చేయడం లేదు. దీనికి బాధ్యత మొత్తం భాజపా పైనే ఉందన్నారు. కానీ డొంకతిరుగుడు రాజకీయాలతో ప్రజలను పార్టీ నేతలు గందరగోళానికి గురిచేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో దోషి భాజపా.. వాళ్లకు మద్దతిస్తోంది భారత రాష్ట్ర సమితి. అన్ని పార్టీల నేతలను దిల్లీకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. అవసరమైతే.. అన్ని పార్టీలతో జంతర్ మంతర్ వద్ద ధర్నా ఏర్పాటు చేయాలన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రిజర్వేషన్ల విషయంలో దేశవ్యాప్తంగా ముందడుగు పడుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు. అలాగే బిజెపి నయవంతచక రాజకీయాలను ఎండగట్టాల్సి ఉందన్నారు.

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

### మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే

### జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం

### పార్టీ నేతల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

:బీసీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాజపాతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భారత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలని రామచందర్‌రావు కోరారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లేవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని రాంచందర్ రావు ఉద్ఘాటించారు.ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు.

# హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు

### మూసీ నది సుందరీకరణకు చిత్తశుద్ధితో ఉన్నాం

### అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రణాళికలు

### హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

### మంచి ఫలితాలు ఇస్తున్న హైడ్రా

### హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి











హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మార్చబోతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలిసేలా దీని నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి విక్రమార్క శుక్రవారం ప్రారంభించారు. నరెడ్కో బ్రౌచర్‌ను వారు ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఇందులో పలు స్థిరాస్తి సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని ప్రచారం చేశారు. రాయదుర్గంలో ఎకరా రూ.177 కోట్ల ధర పలకడంతో నగర అభివృద్ధి ఎలా దూసుకుపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పర్యావరణ పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నాం. భవిష్యత్తులో అన్నీ ఇవే ఉంటాయి. వీటికి పన్ను మినహాయింపులు కూడా ఇచ్చాం. మురుగునీటిని శుద్ధి చేయడానికి రూ.4 వేల కోట్ల వ్యయంతో ఎస్టీపీలను నిర్మించబోతున్నాం. నగరం నలువైపులా మెట్రోను విస్తరిస్తున్నాం. విద్య, వైద్య రంగంపై మరింత దృష్టిసారిస్తున్నాం. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో 100 స్కూళ్లను నిర్మించబోతున్నాం. ఇప్పటికే ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయి. నరెడ్కో ప్రతినిధులు సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్య రంగంపై పెద్దమొత్తంలో ఖర్చు చేయండి. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కావొద్దు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయండి. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు.

# అలకబూనిన అంజన్ కుమార్ యాదవ్

### బుజ్జగించిన కాంగ్రెస్ పెద్దలు

### కలసి పనిచేయాలని నిర్ణయం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో అలకబూనిన మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్‌ను ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ బుజ్జగించారు. అంజన్‌కుమార్ ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఏ పరిస్థితుల్లో టికెట్‌ను వేరే వాళ్లకు కేటాయించాల్సి వచ్చిందనే విషయాన్ని ఆయనకు వివరించారు. అనంతరం అంజన్‌తో పాటు పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ చర్యలతో మనస్తాపానికి గురైనట్లు అంజన్‌కుమార్ యాదవ్ తెలిపారు. కష్టకాలంలో పార్టీ వెంట ఉన్న తనను ఇప్పుడు పక్కనపెడతారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో నేను చాలా సీనియర్ నేతను. నేనెప్పుడూ ఓడిపోలేదు.. అందరూ కలిసి ఓడగొట్టారు. నాకు టికెట్ ఇస్తే గెలిచేవాడిని. కరోనాతో వెంటిలేటర్‌పై వైద్యం చేయించుకున్నా. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేశాను. కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టాను. రెండు సార్లు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశాను. రాహుల్‌గాంధీ ప్రధాని కావడమే నా ముఖ్య ఉద్దేశం అని అంజన్‌కుమార్ అన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరూ జూబ్లీహిల్స్‌లో అంజన్‌కుమార్ యాదవ్ పోటీచేయాలని భావించారని.. అధిష్ఠానం వేరేవాళ్లకు టికెట్ కేటాయించిందన్నారు. కరోనా సమయంలో అంజన్‌కుమార్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని.. ఆయన కూడా కరోనా బారిన పడ్డారని చెప్పారు. నగరంలో కాంగ్రెస్‌కు పెద్దదిక్కుగా ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుస్తుందని, అంజన్ సారథ్యంలోనే ఎన్నికల్లో పార్టీ ముందుకు వెళ్తుందని తెలిపారు. ఉప ఎన్నికలో అందరం కలిసి పనిచేస్తామని పొన్నం పేర్కొన్నారు.

# అఫ్ఘన్ గడ్డపై భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

అఫ్ఘాన్ భూభాగంలో ఇతర దేశాలకు వ్యతిరేకంగా ఎలాంటి కార్యకలాపాలను అనుమతించబోమని తాలిబాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తకీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న ఆయన మీడియా సమావేశంలో పాక్‌ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్ఘానిస్థానీల ధైర్యసాహసాలకు పరీక్ష పెట్టొద్దని కూడా గట్టి వార్నింగ్ ఇచ్చారు. కాబుల్‌లోని తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులను టార్గెట్ చేస్తూ పాక్ దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో ఆయన ఈ హెచ్చరిక చేశారు. అయితే, అఫ్ఘాన్ కేంద్రంగా చేసుకుని తమపై దాడులు చేస్తున్న ఉగ్రవాదుల తీరుతో సహనం నశించి ప్రతి దాడి చేస్తు?న్నామని పాక్ పేర్కొనడం గమనార్హం. పాక్ దాడులపై అఫ్ఘాన్ మంత్రి ముత్తకీ స్పందించారు. 'సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాలపై దాడులు జరిగినట్టు తెలుస్తోంది. పాక్ తప్పు చేస్తోంది. దాదాపు 40 ఏళ్ల తరువాత అఫ్ఘానిస్థాన్‌లో శాంతి నెలకొంది. అభివృద్ధి కనిపిస్తోంది. ఈ సమయంలో మా ధైర్యసాహసాలను పరీక్షించే ప్రయత్నం చేయొద్దు. ఇలా చేస్తే ఏం జరుగుతోందో రష్యా, అమెరికా, నాటోలను వెళ్లి అడగొచ్చు. అఫ్ఘాన్‌తో గేమ్స్ వద్దని వారు చెబుతారు' అని ముత్తకీ వార్నింగ్ ఇచ్చారు. సీమాంతర ఉగ్రవాదం అంశంలో గత కొన్ని నెలలుగా పాక్, అఫ్ఘానిస్థాన్ మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో తాలిబన్ ప్రభుత్వం మారింది.

# బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ఆటంకం


### రాజకీయ ఉద్దేశంతోనే అడ్డగింత

### బీసీ బిల్లు అమలుకు కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి

### విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ అక్టోబర్ 10అక్షర కలం

బీసీ రిజర్వేషన్ అమలులో కేంద్ర ప్రభుత్వం ఆటంకం కలిగించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఉద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి, గవర్నర్కు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గవర్నర్ రాష్ట్రపతి ఆమోదం తెలిపితే కోర్టుకు వెళ్లే పరిస్థితి ఉండకుండా ఉండేదని చెప్పారు. కులగణన చేసిన తర్వాతనే అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టారని బిసి రిజర్వేషన్ మధ్యప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలో అమలవుతుందని తెలిపారు. బిజెపియతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా తమ అనుకూలంగా ఉంటే జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేశారని, ప్రజా ప్రతినిధుల చట్టం తీసుకొచ్చారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప ప్రజా ప్రయోజనాలు, సంక్షేమం పట్టిలేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న వారిని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వానికి ముంగిట అనేక అవకాశాలు ఉన్నాయని, దానిలో ప్రధానంగా సుప్రీంకోర్టుకు వెళ్లడమా..? కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడమా...?పాత రిజర్వేషన్ పద్ధతిన ఎన్నికల కు వెళ్లడమా...? లేకపోతే పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమా అనేది ప్రభుత్వంపై ఆధారపడి ఉందన్నారు. బిసి రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవర్ధన, కోటిరెడ్డి, అరుణ, నాగేందర్, చారి తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ విద్యార్థులపై ఫీజుల భారాన్ని తగ్గించాలి

### ఫీజులు తగ్గించకపోతే ఆందోళనలు తథ్యం

### పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10:**



కేయూ పరిధిలోని డిగ్రీ కోర్సులో మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తగ్గించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలో డిగ్రీ కోర్సులలో 2025 – 26 ప్రవేశాలు పొందిన ఫస్ట్ ఇయర్ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు వివిధ రకాల ఫీజులను ప్రభుత్వం భారీగా పెంచి, పేద విద్యార్థులపై భారాన్ని మోపిందని ఆరోపించారు. ఒక్కో విద్యార్థికి రిజిస్ట్రేషన్ ఫీజు గతంలో 80 రూపాయలు ఉండగా, దానిని ఇప్పుడు 1200 రూపాయలకు పెంచారని, అదేవిధంగా రికగ్నేషన్ ఫీజు గతంలో 400 రూపాయల నుండి 800 రూపాయలకు, ఐయూడిఎఫ్ ఫీజును 60 రూపాయల నుండి 300 రూపాయలకు, ఎస్డబ్ల్యూఎఫ్ ఫీజును 50 రూపాయలు నుండి 200 రూపాయలకు పెంపుదల చేసి విద్యార్థులపై తీవ్ర భారాన్ని మోపారన్నారు. ఒక్క పరీక్ష ఫీజు మాత్రమే 750 రూపాయలు గతంలో మాదిరిగానే యధావిధంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. గతంలో ఒక్కొక్క విద్యార్థి ఆయా అన్ని రకాల ఫీజుల కింద 1340 రూపాయలు చెల్లించే వారని, ఇప్పుడు వాటిని ఏకంగా అన్ని ఫీజులు కలిపి 3250 రూపాయలకు పెంపుదల చేశారన్నారు. గతం కంటే ఒకేసారి ఒక విద్యార్థి పై 1910 రూపాయలు ఫీజు భారం పడుతుందని, ఇంత భారం మొత్తంలో పెంచిన ఫీజులతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పేద విద్యార్థులు ఏమాత్రం కట్టలేని ఫీజుల భారాన్ని విద్యార్థులపై ప్రభుత్వం మోపడం సరైనది కాదన్నారు. తక్షణమే ప్రభుత్వం పునర్ ఆలోచించి, ఫీజుల భారాన్ని తగ్గించకపోతే, పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# గాజా శాంతి ప్రణాళికకు ఓకే

### ఆమోదించిన ఇజ్రాయిల్ కేబినేట్

### ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ప్రసంగానికి ట్రంప్‌కు ఆహ్వానం

**న్యూఢిల్లీ,**



గాజా శాంతి ప్రణాళికను ఇజ్రాయిల్ కేబినెట్ శుక్రవారం తెల్లవారుజామున ఆమోదించింది. ఇది మధ్యప్రాచ్యాన్ని అస్థిరపరిచిన రెండేళ్ల వినాశకరమైన యుద్ధాన్ని ముగించే దిశగా కీలకమైన అడుగుగా భావించాలి. బందీలను విడుదల చేసే ఒప్పందం మేరకు క్యాబినెట్ ఆమోదించిందని ప్రధాని నెతన్యాహూ కార్యాలయం నుండి విడుదలైన సంక్షిప్త ప్రకటన తెలిపింది. అయితే ఈ ప్రణాళికలోని ఇతర అంశాలను ప్రస్తావించలేదు. కేబినెట్ ఓటింగ్‌కు కొన్ని గంటల ముందు కూడా ఇజ్రాయిల్ దాడులు కొనసాగాయి. గురువారం ఉత్తర గాజాలో పేలుళ్లు కనిపించాయి. గాజా నగరంలోని ఒక భవనంపై జరిగిన దాడిలో సుమారు ఇద్దరు మరణించగా, 40మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నారని పాలస్తీనా పౌర రక్షణ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో సుమారు 11 మంది పాలస్తీనియన్లు మరణించగా, 49మంది గాయపడి ఆస్పత్రులను చేరుకున్నారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత రెండేళ్లుగా ఇజ్రాయిల్ గాజాపై జరిపిన దాడిలో 67,000 మంది పాలస్తీనియన్లు మరణించారు. సుమారు 1,70,000 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మృతుల్లో అత్యధికశాతం మంది మహిళలు, చిన్నారులే పేర్కొంది. ఇకపోతే చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడానికి కృషి చేసినందుకు గాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పై ఇజ్రాయెల్ ప్రశంసలు కురిపించింది. తమ పార్లమెంట్ కు వచ్చి ప్రసంగించాల్సిందిగా ఇజ్రాయెల్ పార్లమెంట్ స్పీకర్ అమిర్ ఒహన అమెరికా అధ్యక్షుడిని ఆహ్వానిస్తూ లేఖ రాశారు. అందులో ట్రంప్‌ను యూదులకు గొప్ప మిత్రుడిగా అభివర్ణించారు. ట్రంప్‌ను ఆహ్వానిస్తూ.. వైట్‌హౌస్‌కు రాసిన లేఖను అమిర్ ఒహన సోషల్ మీడియాలో పంచుకున్నారు. హమాస్ చెరలో బందీలుగా ఉన్న తమ పౌరులు విడుదలయ్యే విషయంలో ట్రంప్ చూపిన చొరవను అమిర్ ఒహన ప్రశంసించారు. తమ సైనికుల త్యాగం, ప్రధాని నెతన్యాహు సంకల్పం, ఆయనకు ట్రంప్ ఇచ్చిన మనోధైర్యం వల్లే ఈ విజయం సాధించామన్నారు. ట్రంప్ నాయకత్వంలో అమెరికా మిలిటరీ నైతిక విలువల్లోనూ సూపర్ పవర్‌గా నిలిచిందని కొనియాడారు. బలంతో శాంతిని సాధించొచ్చని అమెరికా అధ్యక్షుడు నిరూపించారన్నారు. 2008లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఇజ్రాయెల్‌లో పర్యటించిన అనంతరం.. అమెరికా అధ్యక్షుడి స్థానంలో ఉన్నవారు తమ దేశానికి వచ్చి, ప్రసంగించడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన బంధాలకు ఈ ఆహ్వానం నిదర్శనమన్నారు. ఇజ్రాయెల్–హమాస్ మధ్య సుదీర్ఘ యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఇజ్రాయెల్– హమాస్ తాజాగా అంగీకరించాయి. బందీలు, ఖైదీల విడుదలకు సమ్మతించాయి. ఇజ్రాయెల్, హమాస్ ఒప్పందంపై తొలుత ట్రంప్ ప్రకటన చేశారు. యుద్ధం ముగింపు తొలి దశ ప్రణాళికకు ఆ రెండు వర్గాలు అంగీకరించాయని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రకారం–హమాస్ చెరలోని బందీలంతా అతి త్వరలో విడుదలవుతారు. గాజా నుంచి ఇజ్రాయెల్ క్రమంగా తన బలగాలను ఉపసంహరించుకుంటుంది. బలమైన, మన్నికైన, శాశ్వత శాంతికి ఈ చర్యలు తొలి అడుగులవుతాయని ట్రంప్ పేర్కొన్నారు. ఒప్పందం విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ధ్రువీకరించారు. గాజాలో యుద్ధం ముగింపునకు బాటలు పరిచే ఒప్పందానికి తాము సమ్మతి తెలిపామని హమాస్ సైతం స్పష్టం చేసింది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు



## పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాలి

**వలిగొండ అక్టోబర్ 10 అక్షరకలం:**

మండల కేంద్రంలో బిసి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడం వెనక బిజెపి,ఆర్ఎస్ఎస్ ల కుట్ర దాగి ఉందని,వెంటనే పార్లమెంట్ లో రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ,సిపిఎం,సిపిఐ, బీఎస్పీ,టిడిపి ల నాయకులు రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు నెలల క్రితం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చి అన్ని పార్టీల మద్దతుతో పార్లమెంటుకు గవర్నర్ ఆమోదానికి పంపించిన,కేంద్ర బిజెపి ప్రభుత్వం మరియు గవర్నర్ బిల్లుపై సంతకం చేయకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయకుండా అడ్డుకోవడం జరిగిందని,ఈ విషయాన్ని మొత్తం సమాజం అర్థం చేసుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఇద్దరు తెలంగాణ బిజెపి ఎంపీలతో పాటు మొత్తం ఎనిమిది మంది ఎంపీలు బీసీలకు 42 శాతం బిల్లుపై పార్లమెంట్లో కనీసం మాట్లాడకుండా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు.కేంద్ర ప్రభుత్వంపై బిజెపి ఎంపీలు కాంగ్రెస్ 8 మంది ఎంపీలతో కలిసి పార్లమెంట్లో ఆందోళన చేయాలని,కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి బీసీ బిల్లుకు ఆమోదం తీసుకొచ్చే చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్,బిఎస్.పి జిల్లా నాయకులు గుండు కృష్ణ గౌడ్, తెలుగుదేశం మండల అధ్యక్షులు గంగాపురం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, చిలుగురి సత్తిరెడ్డి,బత్తిని సహదేవ్,దుబ్బ దానయ్య, పల్లెర్ల రామచందర్,సలిగంజి బిక్షపతి,రాపోలు పవన్ కుమార్,గర్దాసు నరసింహ, శీలం స్వామి,బత్తిని లింగయ్య, బత్తిని రవీందర్,కొండూరు భాస్కర్,లింగస్వామి,బత్తిని నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# మరియా కొరీనాను వరించిన నోబెల్ శాంతి

### ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంతో పురస్కారం

### అమెరికా అధ్క్షుడు ట్రంప్ శాంతి ఆశలు గల్లంతు




**స్వీడన్,**

:ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి 2025 మరియా కొరీనా మచాడోను వరించింది. ఈ విషయాన్ని నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనెజువెలాకు చెందిన మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు గానూ ఈ పురస్కారం లభించింది. అయితే, ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మచాడోకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని పేర్కొంది. ఆమె వెనెజువెలా పార్లమెంట్ సభ్యురాలిగా, దేశ విపక్ష నేతగా పనిచేశారు. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె.. శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ వెల్లడించింది. నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి 105 సార్లు ప్రకటించారు. ఇందులో 111 మంది వ్యక్తులు, 31 సంస్థలు ఇప్పటివరకు ఈ పురస్కారాన్ని అందుకున్నాయి. ఈ అవార్డు అందుకున్న అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన హక్కుల కార్యకర్త మలాలా యూసఫ్‌జాయ్ నిలువగా.. జోసెఫ్ రాట్‌బ్లాట్ 86 ఏళ్ల వయసులో దీనిని అందుకున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోను వరించింది. ఆ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం చేసిన పోరాటానికి గాను ఆమెను ఈ బహుమతికి ఎంపిక చేశారు. నోబెల్ శాంతి బహుమతికి మరియా కొరినా ఎంపిక కావడంతో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ బహుమతిపై పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలని ట్రంప్ అధ్యక్ష పీఠంపై ఎక్కిన నాటి నుంచి తహతహలాడిపోతున్నారు. ఆ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పీవోకేతోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం దాడులు చేపట్టింది. కొన్ని గంటల తర్వాత ఈ దాడులు ఆగిపోయాయి. దీంతో ఈ దాడులు తన ఆదేశాలకు అనుగుణంగానే ఆగిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ వేదికల మీద నుంచి పలు సందర్భాల్లో ప్రపంచానికి చాటే ప్రయత్నాన్ని చేశారు. కానీ ట్రంప్ చేసిన ఈ తరహా వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా గాజా–హమాస్ యుద్ధవిరమణకు ఒత్తిడి తెచ్చారు. అయినా ఆశలు దక్కలేదు.

# రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్

**నల్లగొండ అక్టోబర్ 10 అక్షర కలం ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ విగ్రహం వద్ద తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలుకరా సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 2023 సంవత్సరం తమ ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక ఎలక్షన్లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిఉన్నది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పిన విధముగానే అసెంబ్లీలో తీర్మానాన్ని బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక ఎలక్షన్లలో 42 శాతం రిజర్వేషన్ను కల్పిస్తూ అన్ని పార్టీల మద్దతును కూడగట్టుకుని అసెంబ్లీలో తీర్మానం చేసినది తర్వాత ఆ యొక్క ఆర్డినెన్ను గవర్నర్ గారికి పంపడం జరిగింది కానీ గవర్నర్ గారు నెల రోజుల నుంచి పెండింగ్లో పెట్టి ఉన్నాడు కేంద్రంలో అధికారం ఉన్నటువంటి బిజెపి పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రానీయకుండా కేంద్ర ప్రభుత్వం కేంద్రంలో బిజెపి పార్టీ అడ్డుకుంటుంది అసెంబ్లీలో మాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన తీర్మానం ప్రకారం బిజెపి పార్టీ మరియు టిఆర్ఎస్ పార్టీ మరియు ఇతర పార్టీ వాళు మద్దతు తెలిపినారు కానీ బిజెపి కాంగ్రెస్ బి ఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి రెడ్లు అందరు కలిసి ఆధిపత్య కులాలు అందరు కలిసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రానీయకుండా హైకోర్టులో రెడ్డి జాగృతి నాయకులతోని పిటిషన్ వేయించడం జరిగింది . కావున తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలందరూ మేల్కోవాలని విద్యార్థులు ఉద్యోగులు నిరుద్యోగులు అందరు కలిసి బీసీలకు రావలసిన రిజర్వేషన్లను అడ్డుకుంటున్న ఆధిపత్య కులాలను రాజకీయంగా తన్ని తరిమివేయాలని వారిని సామాజిక బహిష్కరణ చేయాలని అని మాట్లాడినారు బిజెపి బీ ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులు కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కూడా ముకుమ్మడిగా రాజీనామా చేయాలని అని అన్నారు ఈ యొక్క సమావేశంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక రాజు సతీష్ కుమార్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి సత్యనారాయణ గౌడ్ గారు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త లింగస్వామి యాదవ్ గారు జిల్లా ఉపాధ్యక్షులు వెంపటి నరసింహ గారు కుల సంఘ నాయకులు దొండ సాంబయ్య యాదవ్ గారుఏళ్ళుట్ల సైదులు గారు ఖమ్మంపాటి యాదయ్య గారు గడ్డం మారయ్య గారు అక్కెనపల్లి ఈదయ్య గారు నాగిళ్ల శంకర్ గారు తదితరులు పాల్గొన్నారు




# మిర్యాలగూడలో భారీగా బీసీల ధర్నా

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

**మిర్యాలగూడ అక్టోబర్10 అక్షర కలం**

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ పై కోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు పెట్టవలసిన న్యాయపర రిజర్వేషన్లు కోర్టు స్టే విధించడం బీసీలకు జరిగిన అవమానంగా భావిస్తున్నాం బీసీలను బానిసలుగా చూస్తున్నటువంటి వారి బరథం పడతామని ఆయన హెచ్చరించారు రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీలు ఇకనైనా మేల్కొని మనకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి రాజకీయ జెండాలు పక్కనపెట్టి బీసీలను సంఘటితంగా పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సలహాలు బీసీల ఉద్యమం ఉండబోతుందని ఆయన అన్నారు .. ఈ కార్యక్రమంలో .. డాక్టర్ రాజు , చెక్క నాగేశ్వరరావు ,గాదెగొని మహేష్ గౌడ్, వినోద్,ఎర్రబెల్లి గంగాధర్, సురేష్ యాదవ్ ,రమేష్, కుకడపు సురేష్, జయరాజ్, చిరంజీవి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# సంక్షామ హాస్టళ్ల తీరు మారేదెప్పుడు?

**సంక్షేమ హాస్టళ్లు ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఓట్ల పథకాలపై ఉన్న శ్రద్ధ హాస్టళ్లపై లేదు. పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిడదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ ఉన్నత విద్యావంతులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది.**

రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో పేద, అణగారిన వర్గాలకు చెందిన లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. తెలంగాణలో ఘనత వహించిన కెసిఆర్ పాలనలో హాస్టళ్లు ఘనంగా వెలిగాయని, ఇప్పుడు హాస్టళ్లలో మరణ మృదంగం మోగుతోందని ఇటీవలి కాలంలో కెటిఆర్ బృందం ఘోషించింది. మరి పదేళ్లలో హాస్టళ్లు బాగుంటే..బాగుచేసి ఉంటే ఇప్పుడే ఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి వచ్చిందో నాటి బిఆర్ఎస్ పాలకులు చెప్పలేకపోయారు. పదేళ్ల అధికారం మత్తులో అంతా బాగుందని ప్రచారం చేసుకున్నారు. బంగారు పళ్లెంలో పిల్లలు భోంచేస్తున్నారని బిల్డప్ ఇచ్చారు. ఇక ఇప్పుడ రేవంత సర్కార్ కూడా అంతకు మించి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రకరకాల స్కూళ్ల పేరుతో ఊదరగొడుతోంది. స్కూళ్లనే అభివృద్ది చేసి,పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేసి,హాస్టళ్లను తగ్గించాలన్న ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. కానీ అలా జరగలేదు. స్కూళ్లలోనే హాస్టల్ వసతులు కల్పించి, పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేస్తామన్న ఆలోచన బాగానే ఉన్నా అదీ కార్యరూపం దాల్చలేదు. కస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. కానీ ఏ హాస్టల్‌లో ఏ మేరకు సౌకర్యాలు ఉన్నాయో గుర్తించడం లేదు. అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం అనుభవించడం కోసం నానా కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు. చంద్రబాబు సమీక్షించని రంగం లేదు. అలాగే అడుగు ముందుకు పడిన దాఖలాలు కూడా లేవు. దీంతో హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేకుండా పోయారుజ ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఓ గిరిజన హాస్టల్‌లో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మంత్రులు వెళ్లి పరామర్శించారు. హాస్టళ్లను తనిఖీ చేశారు. కానీ మార్పు లేదు. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు.విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకో బెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు



ఏమవుతున్నాయి? అన్నదానికి సమాధానం లేదు.పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్‌ఓ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోక పోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా? మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం చ చంద్రబాబు ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజస మేనా? ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి. ప్రభుత్వాలు కూడా ఇంకా ఎంతోకాలం మభ్య పెట్టే పనులు మానుకోవాలి. స్కూళ్లను బలోపేతం చేసే యత్నాలు ముమ్మరం చేయాలి. నిధులు కేటాయించాలి. అప్పుడే భావితరం ఆరోగ్యవంతంగా చదువుకుని సమాజంలోకి అడుగపెట్టగలదు.

## రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

హైదరాబాద్,

: రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్ల నిర్మాణ ప్రక్రియలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రోడ్ల రూపకల్పనలో ట్రాఫిక్ సర్వేలను పరిగణనలోకి తీసుకోవాలని, రోడ్లు ఎక్కువగా ఉపయోగించే ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. హ్యామ్ ప్రాజెక్ట్ మొదటి దశకు సంబంధించిన టెండర్లను అతి త్వరలో పిలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణం పారదర్శకంగా, నాణ్యతతో కూడిన విధంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు, శాఖ ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్‌స్టలెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణం చేపడతామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మొదటి దశలో రూ.10,986 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు కోమటిరెడ్డి చెప్పారు. మొదటి దశ రోడ్ల నిర్మాణానికి వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామన్నారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రెండు వరుసల హ్యామ్ రోడ్లు.. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి నాలుగు వరుసల రోడ్ల నిర్మాణం చేస్తామని వివరించారు.

## బోల్తాపడ్డ బొలెరో..టమాటాల కోసం ఎగబడ్డ జనం

సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కంది మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. టమాటాల లోడ్‌తో వెళ్తున్న బొలెరో వాహనాన్ని డీసీఎం ఢీ కొట్టింది. దీంతో బొలెరోలోని టమాటాలు రోడ్డుపై పడ్డాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు, స్థానికులు ఎగబడి టమాటాలను సంచుల్లో తీసుకెళ్లారు. ఈ ఘటనలో బొలెరో డ్రైవర్‌కు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు.

## రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాట

న్యూఢిలీ

కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50? క్యాప్‌ను నిర్దేశిరచిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం

హైదరాబాద్,

బీసీ రిజర్వేషన్లపై స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లకు బీజేపీ మద్దతు పలుకుతోందని స్పష్టం చేశారు. బీసీల అంశాని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం వాడుకుంటోందని విమర్శించారు. గవర్నర్‌కి పంపిన తర్వాత బిల్లు కోసం 3 నెలల సమయం ఉంది.. ఎందుకు తొందర పడుతునారని సూచించారు. బిల్లు ఆమోదానికి 3 నెలల సమయం ఉండగా ఎందుకు బిల్లు తెచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందని రామ్‌చందర్ రావు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని మాట్లాడుతారు తప్ప.. కనీసం రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నేతలు మైండ్ అప్లై చేశారా.. అని ఎద్దేవా చేశారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన బాధ్యత మీది. ఆర్డినెన్సు తెచ్చింది మీరు.. బిల్లు తెచ్చింది మీరు.. కానీ బీజేపీనీ అంటునారని రామ్‌చందర్ మండిపడ్డారు. మీరిచ్చిన హామీని మీరు అమలు చేయకుండా బిజెపిపై విమర్శలు ఎలా చేస్తారని అన్నారు.

## జూబ్లీహిల్స్‌పై బిజెపిలో బొంతు పేరు

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిపై బీజేపీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ నేత బొంతు రామ్మోహన్ పేరును తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావుకు ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రతిపాదించారు. బొంతు రామ్మోహన్‌ను పార్టీలోకి తీసుకుని జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలని.. ఆయన కోరారు. బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల మేనేజ్‌మెంట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. బొంతు రామ్మోహన్‌కు ం÷ఎఖ బ్యాక్‌గ్రౌండ్ ఉందని ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు. అనంతరం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేపై అర్వింద్ స్పందించారు. బీసీలపై సీఎం రేవంత్ కపట ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. బీసీల ఆత్మగౌరవంతో రేవంత్ ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ సవరణ చేయకుండా బిల్లు ఉంటుందా..? అర్వింద్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్, రాష్ట్ర సంస్థ ఇంచార్జ్ చంద్రశేఖర్ తివారి, ఎ÷-లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు నెలసరి వేతన సెలవు

**కర్నాటక ప్రభుత్వం కీలక నిర్ణయం**

బెంగళూరు,

:మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులు ఇచ్చేందుకు కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి నెలా వేతనంతో కూడిన ఒక సెలవు మంజూరు చేసేందుకు నిర్ణయించింది. ఈ మేరకు కీలక ప్రతిపాదనకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల, వస్త్ర పరిశ్రమ, బహుళజాతి కంపెనీలు, ఐటీ సంస్థలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇతర ప్రైవేటు రంగ సంస్థలన్నీ మహిళా ఉద్యోగులకు ప్రతి నెల వేతనంతో కూడిన ఒక నెలసరి సెలవు ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళా సిబ్బంది ఆరోగ్యం, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. మహిళలకు అండగా ఉండి ప్రోత్సహించే పని వాతావరణం కల్పించడమే తమ ఉద్దేశమని పేర్కొంది. మహిళల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందేలా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించింది. ఈ చర్య ఎందరో మహిళలకు లాభం చేకూరుస్తుందని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ అన్నారు ఇప్పటికే బిహార్, ఒడిశా, కేరళ, సిక్కిమ్ రాష్ట్రాల్లో ఈ విధానం అమల్లో ఉంది. ఇక ప్రభుత్వ పాలసీలతో నిమిత్తం లేకుండా కొన్ని ప్రైవేటు సంస్థలు ఇప్పటికే వేతనంతో కూడిన నెలసరి సెలవులు ఇస్తున్నాయి. జొమాటో, స్విగ్గీ, ఎల్ అండ్ టీ వంటి సంస్థల్లో నెలసరి సెలవుల వెసులుబాటు ఉంది. అయితే, అసంఘటిత రంగంలో ఇలాంటి సంస్కరణలు అమలు చేయడం ఇంకా సవాలుగానే ఉందని మహిళా హక్కుల సంఘాలు చెబుతున్నాయి.

## పేదలకు వైద్యం అందకుండా కుట్రలు

**ప్రైవేట్‌కు మెడికల్ కాలేజీల అప్పగింత**

**తమ హయాంలో పేదల కోసం 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు**

**నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ నిర్మాణాల పరిశీలన**

**కూటమి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు**

అనకాపల్లి,

పేదలకు వైద్యవిద్యను దూరం చేసే కుట్రలు ప్రభుత్వం చేస్తోందని మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ ఆరోపించారు. తన హయాంలో 17 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తే వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారని దుయ్యబట్టారు. పేదల కోసం మేం ఆలోచన చేస్తే పెద్దల కోసం చంద్రబాబు ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. దీంతో పేదలు వైద్యానికి దూరం అవుతారని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై జగన్ ఘాటుగా వ్యాఖ్యానించారు. గురువారం నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించిన ఆయన, ప్రభుత్వం చేపడుతున్న ప్రైవేటీకరణను కుట్రగా వర్ణించారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంగా మార్చడం ద్వారా వారిని అన్యాయానికి లోనుచేస్తారని జగన్ ఆరోపించారు. తమ పాలనలో ప్రతి జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయబడిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడం వల్ల పేదవారికి వైద్యం అందించడం అసాధ్యమవుతుందని, అందుకే ప్రభుత్వ వైద్య కళాశాలలు అందుబాటులోకి తెచ్చినట్లని పేర్కొన్నారు. నర్సీపట్నంలో 52 ఎకరాల్లో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టడం, కోవిడ్ సంక్షోభంలో రూ.500 కోట్లు ఖర్చు చేసి, ఈ మెడికల్ కాలేజీ పూర్తయిన తర్వాత 600 బెడ్లతో పేదలకు ఉచిత వైద్యం అందించనున్నట్టు జగన్ అన్నారు. అయితే, ప్రైవేట్ పరంగా మార్చడం వల్ల పేదవారికి వైద్యం ఎలా అందుతుందన్న ప్రశ్నను జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలలో ఏడు కాలేజీలు పూర్తయ్యాయని.. అందులో 5 కాలేజీలలో 2023-24 సీట్లతో క్లాసులు ప్రారంభమయ్యాయని ఆయన అన్నారు. విజయనగరం, పాడేరు మెడికల్ కాలేజీల క్లాసులు కూడా మొదలైనట్లు జగన్ పేర్కొన్నారు. ఐతే అమరావతిలో లక్ష ఎకరాల భూమి, రోడ్లు, డ్రైనేజ్, కరెంట్, నీళ్ల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నా, మెడికల్ కాలేజీలకు 5,000 కోట్లు ఖర్చు చేయలేదని, వాటిని ప్రైవేట్ పరంగా మార్చడం పేదవారికి అన్యాయం చేస్తున్నదని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ ఆధునిక మెడికల్ కాలేజీలు పేదలకు ఉచిత వైద్యం, మెడిసిన్ చదవడానికి అవకాశాలు అందించే దేవాలయాలు, వాటిని ప్రైవేట్ పరంగా మారుస్తూ రాజకీయ లాభాల కోసం వినియోగించడం తట్టుకోలేమని ఆయన అన్నారు. జగన్ వెంట బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, విడుదల రజని తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిని అడ్డుకునే కుట్రలో జగన్

**బలప్రదర్శన కోసమే పర్యటనలు**

**పిపిపి మోడల్‌లో అభివృద్ది ఎందుకు తప్పో చెప్పాలి**

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి సత్యకుమార్ యాదవ్**

అమరావతి,

అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ అనేక కుట్రలు చేస్తున్నారని వైద్యారోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. కోర్టుల్లో పిటిషన్లు వేసిన సందర్భాలూ చాలా ఉన్నాయన్నారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు. పేదలకు మంచి చేయాలనే పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. మెడికల్ కళాశాల్లో ఎన్ని మొండి గోడలు ఉన్నాయో అందరూ చూశారు. పీపీపీ విధానంలో ప్రైవేటుకు అమ్మేస్తున్నారంటూ వైకాపా నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారు. శాసనసభ, మండలిలో చర్చకు రమ్మంటే పారిపోయారు. కేవలం అబద్దాలే ఆలంబనగా జగన్ ప్రచారం చేస్తున్నారు. నర్సీపట్నం పర్యటనకు కారణమేంటో జగన్ స్పష్టంగా చెప్పగలరా అని ప్రశ్నించారు. ప్రజల్ని రెచ్చగొట్టేలా బలప్రదర్శనకే ఆయన పర్యటించారు తప్ప ప్రజలపై ప్రేమతో కాదన్నారు. గతంలో అనేక ప్రాంతాల్లో ఆయన పర్యటనకు ఎలా సాగాయో చూశాం. మెడికల్ కాలేజీలపై జగన్‌కు ఎలాంటి చిత్తశుద్ధి లేదు. కేవలం ఆర్భాటం, హడావుడి కోసమే పర్యటనలు చేస్తున్నారు. పిపిప మోడల్‌లో యాజమాన్య హక్కులు ప్రభుత్వం వద్దే ఉంటాయి.. పీపీపీ విధానంతో వచ్చిన నష్టమేంటన్నారు. ప్రైవేటుపరం చేస్తున్నారని చెప్పడం తప్ప.. అది వాస్తవమని నిరూపించారా? మెడికల్ కాలేజీలకు రూ.8500 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా రూ.1,550 కోట్లే వెచ్చించారు. ఒక్క పులివెందుల కాలేజీకే మొత్తం నిధులు ఇచ్చారు. జగన్ రాష్ట్రానికి సీఎంగా చేశారా.. ఒక్క పులివెందులకేనా? వికృత మనస్తత్వం ఉన్న జగన్‌కు ఏపీ అభివృద్ధి కావడం ఇష్టం లేదు. 5.కి.మీకు హెలికాప్టర్‌లో వెళ్లిన ఆయన.. 60కి.మీ రోడ్డుపై వెళ్లేందుకు అనుమతి అడుగుతున్నారు. విశాఖలో గతంలో ఎన్ని దారుణాలు చేశారో ప్రజలు చూశారు. ఉత్తరాంధ్రలో గిరిజనవర్సిటీ రాకుండా అడ్డుకున్నారు. ఇప్పుడు ఆ ప్రాంతాలకు వెళ్లి పరిశీలిస్తే జగన్‌కి వాస్తవం తెలుస్తుందని సత్యకుమార్ యాదవ్ అన్నారు.

## రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి

**సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి**

**క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి**

**రైతు సేవా కేంద్రాలను బలోపేతం చేయాలి**

**వ్యవసయారంగంపై సమీక్షలో సిఎం చంద్రబాబు**

అమరావతి,

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు రైతులకు వివరించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో మార్పులు సమర్థవంతంగా అమలు కావాలంటే అక్కడి సిబ్బందికి పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. భూసారం పెంపు కోసం ఉపయోగించే పోషకాలలో ఉన్న లోపాలను సవరించి, తదుపరి ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.రైతు సేవా కేంద్రాలను రీ-ఓరియంటేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రైతులకు సేవలందించేలా రైతు సేవా కేంద్రాలను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ సేవల విషయంలో ఇవి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. మంచి పోషక విలువల ద్వారా భూసారం పెంచాలి. ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలి. 2026 ఖరీఫ్ సీజన్‌లో సేంద్రియ సాగు చేసేలా రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి. ప్రకృతి సేద్యం ద్వారా కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలి. పోషకాల విషయంలో లోపాలను సవరించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, ఉత్పాదకత పెంపు, సేంద్రీయ సాగు ప్రోత్సాహం వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. రైతు సేవా కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు, సాంకేతిక సహాయం అందించే కేంద్రాలుగా మారాలని ఆయన సూచించారు. రీ-ఓరియంటేషన్ ప్రక్రియ ద్వారా ఆ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి, రైతులకు మరింత సులభతరం చేయాలని తెలిపారు. భూసారం పెంపు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచి పోషక విలువలతో పంటల ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని మెరుగుపరచాలని ఆయన అన్నారు.

## హర్యానాలో పూరన్ ఆత్మహత్య కలకలం

న్యూఢిల్లీ,

సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏడీజీపీ వై. పూరన్ కుమార్ ఆత్మహత్య ఉదంతం ప్రస్తుతం హర్యానాలో కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను సెలవులపై పంపించి ఆయన స్థానంలో తాత్కాలికంగా మరొకరికి ఎంపిక చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఉదంతంపై తగు చర్యలు తీసుకోవాలన్న ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. పూరన్ కుమార్ వద్ద సూసైడ్ నోట్ లభించిన విషయం తెలిసిందే. ఈ నోట్‌లో ఆయన పలు సీనియర్ అధికారులపై ఆరోపణలు చేశారు. దాదాపు 12 మంది పేర్లు ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ఇందులో ఓ డీజీపీ ర్యాంకు అధికారి కూడా ఉన్నట్టు సమాచారం. మొత్తం ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులు, ఇద్దరు ఐఏఎస్ అధికారుల పేర్లను పూరన్ కుమార్ తన సూసైడ్ లేఖలో పేర్కొన్నారు. కుల వివక్ష, పాలనపరమైన అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇక తన ఆస్తి మొత్తం భార్యకు చెందాలని కూడా విల్లు రాశారు. ఈ కేసుకు సంబంధించి ఇవన్నీ కీలక ఆధారాలుగా భావిస్తున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# రింకూ సింగ్‌కు బెదిరిపులు..

టీమ్ ఇండియా స్టార్ ఆటగాడు రింకూ సింగ్‌కు అండర్ వరల్డ్ నుంచి బెదిరింపులు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ముంబై క్రైమ్ బ్రాంచ్ ఈ విషయాన్ని వెల్లడించింది. దివంగత ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ కుమారుడు జీషన్ సిద్ధిఖీని బెదిరించిన కేసులో అరెస్టు అయిన నిందితుడు మహ్మద్ దిల్షాద్ నౌషాద్ భారత క్రికెటర్ రింకూ సింగ్‌ను కూడా రూ.10 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సోర్సెస్ ప్రకారం, విచారణలో నిందితుడు రింకూ సింగ్ ఈవెంట్ మేనేజర్‌కు కూడా బెదిరింపు ఇమెయిల్ పంపినట్లు తెలిసింది. రెండు కేసుల్లోనూ నిందితుడు తనను తాను డీ-కంపెనీ సభ్యుడిగా చెప్పుకుంటూ డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించాడు. ముంబై పోలీసులు ఈ కేసులో మొదటిసారిగా విపరీత చర్యగా భావించి బీహార్‌లోని దర్భంగాకు చెందిన 33 ఏళ్ల మహ్మద్ దిల్షాద్ నౌషాద్‌ను ట్రినిడాడ్ అండ్ టొబాగో నుంచి ఎక్స్‌ట్రాడిట్ చేశారు. నిందితుడు ఎన్సీపీ ఎమ్మెల్యే జీషన్ సిద్ధిఖీకి డీ-కంపెనీ పేరుతో బెదిరింపు ఇమెయిల్స్ పంపి రూ.10 కోట్లు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దిల్షాద్, వాస్తవానికి బీహార్‌లోని దర్భంగాకు చెందినవాడు, ఇంటర్‌పోల్ ద్వారా జారీ చేసిన లుక్ అవుట్



సర్క్యులర్ ఆధారంగా ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు అయ్యాడు. ఏప్రిల్ 2025లో జీషన్ సిద్ధిఖీ తనకు ఇమెయిల్ ద్వారా చంపేస్తామని బెదిరింపులు వచ్చాయని ఫిర్యాదు చేశారు. ఈ మెయిల్‌లో డబ్బులు ఇవ్వకపోతే తన తండ్రి బాబా సిద్ధిఖీకి జరిగినట్టే జరుగుతుందని రాసి ఉంది. ఈ బెదిరింపు ఇమెయిల్స్ ఏప్రిల్ 19 నుంచి 21, 2025 మధ్య పంపారు. ఈ ఇమెయిల్స్‌లో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి డీ-కంపెనీ పేరును ఉపయోగించడమే కాకుండా, పోలీసుల దర్యాప్తును తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించాడు. బాబా సిద్ధిఖీ హత్యతో లారెన్స్ బిష్ణోయ్‌కి ఎలాంటి సంబంధం లేదని కూడా అతను తన మెయిల్‌లో రాశాడు, దీనివల్ల దర్యాప్తు సంస్థలు కావాలనే దర్యాప్తును తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని అనుమానించాయి. బాంద్రా పోలీసులు ఈ కేసులో గుర్తు తెలియని ఇమెయిల్ పంపిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం క్రైమ్ బ్రాంచ్ యాంటీ ఎక్స్‌టార్షన్ సెల్ సైబర్ సెల్, గూగుల్ అధికారుల సహాయంతో దర్యాప్తు ప్రారంభించింది. బెదిరింపు ఇమెయిల్స్ చిరునామా ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందినదని దర్యాప్తులో తేలింది. సాంకేతిక విచారణ, నిఘా ద్వారా నిందితుడు మహ్మద్ దిల్షాద్‌గా గుర్తించారు. పోలీసులు ఇంటర్‌పోల్ ద్వారా ఆ దేశానికి అనధికారిక అభ్యర్థన పంపి అతనిని అరెస్టు చేయాలని కోరారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ సహాయంతో ముంబై పోలీసులు నిందితుడిని భారతదేశానికి తీసుకురావడంలో విజయం సాధించారు. ముంబైకి చేరుకున్న వెంటనే దిల్షాద్ నౌషాద్‌ను ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్‌లో అరెస్టు చేశారు. నిందితుడు సైబర్ టెక్నాలజీలో నిపుణుడని, విదేశాల నుంచి బెదిరింపు ఇమెయిల్స్ పంపి భారతదేశ చట్టాన్ని సవాలు చేశాడని పోలీసు అధికారులు తెలిపారు. ఇప్పుడు పోలీసులు అతని వెనుక ఏదైనా వ్యవస్థీకృత నెట్‌వర్క్ లేదా ముఠా పనిచేస్తుందా, ఇది దేశంలోని ప్రముఖులను లక్ష్యంగా చేసుకుంటోందా అని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడికి ఏ ముఠాతోనూ సంబంధం లేదని, ఇలాంటి ఇమెయిల్స్ పంపి అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడు నేరుగా రింకూ సింగ్‌ను సంప్రదించలేదు, కానీ అతని ఈవెంట్ మేనేజర్‌కు ఇమెయిల్ పంపి బెదిరించి రూ.10 కోట్లు డిమాండ్ చేశాడు. ఇప్పటి వరకు అందుతున్న సమాచారం ప్రకారం, నవీద్ అంతర్జాతీయ క్రికెటర్ రింకూ సింగ్‌ను మొదటిసారిగా ఫిబ్రవరి 5, 2025 ఉదయం 7:57 గంటలకు పంపిన సందేశం ద్వారా రూ.5 కోట్లు డిమాండ్ చేశాడు. "మీరు బాగున్నారని ఆశిస్తున్నాను. నేను మీ పెద్ద అభిమానిని, మీరు %ఖఖ=% జట్టు కోసం ఆడుతున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. రింకూ సర్, మీరు మీ అవిశ్రాంత ప్రయత్నాలను కొనసాగిస్తారని నేను ఆశిస్తున్నాను. ఒక రోజు మీరు మీ కెరీర్ ఉన్నత స్థాయికి చేరుకుంటారు. సర్, నాకు ఒక రిక్వెస్ట్ ఉంది, మీరు నాకు ఆర్థికంగా సహాయం చేయగలిగితే, అల్లా మీకు మరింత ఆశీర్వాదం ఇస్తాడు, ఇన్షా అల్లాహ్." అని రాసాడు. సమాధానం రాకపోవడంతో నవీద్ ఏప్రిల్ 9, 2025 రాత్రి 11:56 గంటలకు మరో మెయిల్ పంపాడు "నాకు రూ. 5 కోట్లు కావాలి. నేను సమయం, స్థలాన్ని చెబుతాను. దయచేసి మీ కన్ఫర్మేషన్ చెప్పండి." అయినా సమాధానం రాకపోవడంతో నవీద్ ఏప్రిల్ 20, 2025 ఉదయం 7:41 గంటలకు ఆంగ్లంలో మూడో మెయిల్ పంపాడు,



# గెలిస్తే పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి..

మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో టీమ్ ఇండియా మరో కీలక మ్యాచ్ కోసం సిద్ధమైంది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత మహిళల జట్టు గురువారం (అక్టోబర్ 9)న దక్షిణాఫ్రికాతో తలపడనుంది. విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి క్రికెట్ స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. భారత్ ఇప్పటివరకు టోర్నమెంట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉంది. జట్టు తన తొలి రెండు మ్యాచ్‌ల్లో శ్రీలంక, పాకిస్థాన్‌లను ఓడించి విజయాల జోరు కొనసాగిస్తోంది. ఇప్పుడు హర్మన్‌ప్రీత్ వరుసగా మూడో విజయంపై దృష్టి సారించింది, దీని ద్వారా భారత్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవచ్చు. భారత జట్టుకు అతిపెద్ద ఆందోళన దాని టాప్ ఆర్డర్, ఇది ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో రాణించలేదు. ఓపెనర్లు స్మృతి మంధానా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఇద్దరూ గత రెండు మ్యాచ్‌ల్లో పెద్ద ఇన్నింగ్స్ ఆడలేదు. అటువంటి పరిస్థితిలో, దక్షిణాఫ్రికా వంటి బలమైన జట్టుతో ఆడుతున్నప్పుడు, ఈ ఇద్దరు బ్యాటర్లు ఇన్నింగ్స్‌ను బలంగా ప్రారంభించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. జట్టు మిడిల్ ఆర్డర్ ఇప్పటివరకు బాగా రాణించింది. దీప్తి శర్మ, వికెట్ కీపర్ రిచా



ఘోష్‌లు జట్టును కష్టాల నుంచి గట్టెక్కించడంలో కీలక పాత్ర పోషించారు. అదే సమయంలో బౌలర్లు కూడా వరుసగా వికెట్లు తీస్తూ ప్రత్యర్థి జట్లపై ఒత్తిడి పెంచుతున్నారు. లారా వోల్వార్ట్ కెప్టెన్సీలోని దక్షిణాఫ్రికా జట్టుకు ఈ మ్యాచ్ చాలా కీలకం. జట్టు తమ తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో ఓడిపోయింది, కానీ న్యూజిలాండ్‌ను ఓడించి టోర్నమెంట్‌లో పునరాగమనం చేసింది. వారు భారత్‌ను ఓడించగలిగితే, సెమీ-ఫైనల్ రేసు మరింత ఉత్తేజకరంగా మారుతుంది. టాస్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు జరుగుతుంది.

భారత్: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధానా (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్






డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, ఉమా ఛెత్రి, రేణుకా సింగ్ ఠాకూర్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, శ్రీ చరణి, రాధా యాదవ్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్.

దక్షిణాఫ్రికా: లారా వోల్వార్ట్ (కెప్టెన్), అయబొంగా ఖాకా, క్లో ట్రయాన్, నాడిన్ డి క్లార్క్, మారిజాన్ కాప్, తాజ్మిన్ బ్రిట్స్, సినోలో జాఫ్తా, నోన్‌కులులేకో మ్లాబా, ఎనెరీ దర్క్సన్, ఎనెకే బాష్, మసబాతా క్లాస్, సునే లూస్, కరాబో మెసో, తుమి సెఖుఖునే, నోండుమిసో షాంగ్సే.




# చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్

అఫ్గానిస్థాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్ అరుదైన రికార్డు సాధించాడు. బంగ్లాదేశ్?తో జరుగుతున్న వన్డే సిరీస్?లో అద్భుతమైన ఘనత అందుకున్నాడు. వన్డే సిరీస్?లో భాగంగా తాజాగా జరిగిన తొలి వన్డేలో బంగ్లాదేశ్?పై అఫ్గాన్ 5 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో అఫ్గాన్ 1- 0 తో ఆధిక్యంలో నిలిచింది. ఈ క్రమంలోనే రషీద్ ఆసియా క్రికెట్? చరిత్రలో సూపర్ రికార్డు సాధించాడు. ఈ మ్యాచ్‌లో స్టార్ స్పిన్ బౌలర్ రషీద్ ఖాన్ 3 వికెట్లు పడగొట్టాడు. దీంతో ఇప్పటివరకు ఏ బౌలర్‌కు సాధ్యం కాని ఘనత సాధించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తొలి ఆసియా బౌలర్‌గా నిలిచాడు. తన కెరీర్?లో చరిత్రాత్మక మైలురాయిని చేరుకున్నాడు. అతను వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేశాడు. 27ఏళ్ల రషీద్ ఖాన్ బంగ్లాదేశ్ బ్యాటర్ మెహిదీ హసన్ మిరాజ్‌ను 38.5 వద్ద %ాదీఔ%గా ఔట్ చేశాడు. ఈ



వికెట్?తో %ాణ×% క్రికెట్‌లో 200 వికెట్లు తీసిన అఫ్గానిస్థాన్ తొలి బౌలర్?గా రికార్డు సృష్టించాడు. 2015లో వన్డేల్లో అరంగేట్రం చేసిన రషీద్ 115 మ్యాచ్?ల్లోనే ఈ ఘనత అందుకున్నాడు. అతడి తర్వాత జట్టులో సీనియర్ ప్లేయర్ మహ్మద్ నబీ (174 మ్యాచుల్లో 176 వికెట్లు) ఉన్నాడు. ఇక వరల్డ్?వైడ్?గా వన్డేల్లో అత్యంత వేగంగా ఈ మైలురాయి అందుకున్న రెండో బౌలర్?గా రషీద్ ఘనత సాధించాడు. ఈ క్రమంలోనే దిగ్గజాలు షేన్ వార్న్, ఆదిల్ రషీద్, అనిల్ కుంబ్లే రికార్డును రషీద్ బద్దలు కొట్టాడు. అలాగే వైట్ బాల్ క్రికెట్‌లో అంటే వన్డేలు, టీ20ల్లో 200ం వికెట్లు, 150ం వికెట్లు పడగొట్టిన ఏకైక బౌలర్?గా రషీద్ ఖాన్ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయంగానే కాకుండా ఇటు ఐపీఎల్‌లోనూ రషీద్ ఖాన్ 150ం వికెట్లు పడగొట్టడం విశేషం. అంతర్జాతీయ టీ20ల్లో 179 వికెట్లు, ఐపీఎల్‌లో 158 వికెట్లు తీశాడు. కాగా, ఈ మ్యాచ్‌లో, టాస్ నెగ్గి ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 48.5 ఓవర్లలో




అన్ని వికెట్లు కోల్పోయి 221 పరుగులు చేసింది. నాలుగు, ఐదు స్థానాల్లో బ్యాటింగ్ చేసిన తౌహిద్ హృదయ్ (56 పరుగులు), కెప్టెన్ మెహిదీ హసన్ (60 పరుగులు) అర్ధ సెంచరీలు సాధించి జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. ఆఫ్గానిస్థాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్, రషీద్ ఖాన్ చెరో 3 వికెట్లు పడగొట్టగా, గజన్‌ఫర్ 2, కరోటే 1 వికెట్ తీసుకున్నారు. 222 పరుగుల లక్ష్యాన్ని అఫ్గాన్ 47.1 ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. రహ్మానుల్లా గుర్బాజ్ (50 పరుగులు), రహ్మత్ షా (50 పరుగులు) అర్ధ సెంచరీలు సాధించారు. ఆరో స్థానంలో బ్యాటింగ్ చేసిన అజ్మతుల్లా ఒమర్జాయ్ 40 పరుగులు అందించి జట్టును విజయ అంచులకు చేర్చాడు.



# బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు అగ్రకులాల కుట్ర .

**42% బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే విధించడం బాధాకరం .**

**– బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలి. బీఎస్పీ మండల అధ్యక్షుడు కావాలి రవికుమార్.**

**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,10.**



తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకునేందుకు అగ్రకులాలు కుట్ర చేస్తున్నారని బీఎస్పీ మండల అధ్యక్షుడు కావాలి రవికుమార్ మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 60% కి దగ్గరలో ఉన్న బీసీల జనాభా కి 42 శాతం రిజర్వేషన్లు సాధనకు కృషి జరుగుతుంటే ఓర్వలేని కొంతమంది కోర్టు ద్వారా అడ్డుకొని బీసీల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో అగ్రకులాల కోసం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తెస్తే ఏ ఒక్కరు కూడా వ్యతిరేకించలేదని గుర్తు చేశారు. బీసీ సమాజంలో ఎంతోమంది పేదలు ఉన్నారని వారికి మేలు చేసేటువంటి 42% రిజర్వేషన్లను అడ్డుకోవడం దుర్మార్గమైందని అభివర్ణించారు. 42% రిజర్వేషన్ల విషయమై హైకోర్టు స్టే యివ్వడం బాధాకరమన్నారు. రిజర్వేషన్ల అడ్డుకునే కుట్రను ప్రతి ఒక్క బీసీ నాయకుడు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమం తో పాటు ఎన్నో ఉద్యమాల్లో ముందున్న బీసీలు నేటికీ హక్కుల సాధన కోసం రిజర్వేషన్ల కోసం ఉద్యమించాల్సిన పరిస్థితి ఉందని వాపోయారు. బీసీ ప్రజలంతా చైతన్యమై రిజర్వేషన్ల సాధనకు ఐఖ్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అవసరమైతే బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు రాజీనామా చేసి బీసీ ఉద్యమాన్ని ఉదృతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# విదేశీ ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10:**






తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఆధ్వర్యంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖకు చెందిన నమోదిత నియామక సంస్థ, రాష్ట్రానికి చెందిన అర్హత, నైపుణ్యం, అర్ధ నైపుణ్యం గల కార్మికులకు విదేశీ ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ప్రకటనలో తెలిపారు. టామ్ కామ్ గ్రీస్ లో హాస్పిటాలిటీ, నిర్వహణ, సేవా రంగాలలో వివిధ పాత్రలలో 1 వేయి విదేశీ ఉద్యోగ అవకాశాలను పొందిందని, హోటల్ మేనేజ్మెంట్ లో డిప్లమా, డిగ్రీ అర్హత కలిగిన వారు, ప్రభుత్వ అనుమతితో నైపుణ్య ధ్రువీకరణ పొందిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఉచిత వసతి, భోజనం, బీమా అందించడం జరుగుతుందని, చివరి నెల జీతంతో విమానం టికెట్ ఖర్చులు తిరిగి చెల్లించబడతాయని, 8 గంటల పని, 45 నిమిషాల విరామం, అదనపు పనిగంటలకు అదనపు వేతనం ఉంటుందని, ఆంగ్ల భాషలో నైపుణ్యం కలిగి ఉండాలని, వీసా, ఖర్చులు అభ్యర్థి వహించాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ నవీకరించబడిన రెజ్యూమ్ ను tomcom.resume@gmail.com కు ఈ – మెయిల్ చేయాలని, ఇతర వివరాలకు 9440052081, 9440051452 నంబర్లు, వెబ్ సైట్ www.tomcom.telangana.gov.in లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కు షో కాజ్ నోటీస్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

**నల్లగొండ అక్టోబర్ 10 అక్షర కలం ప్రతినిధి :**

శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎస్ ఎల్ బి సి కాలనీలో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్సియల్ పాఠశాలను ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ప్రిన్సిపాల్ వేణు గోపాల్ పాఠశాల సమయంలో భోజనం కోసం బయటకు వెళ్లడం జరిగింది.అయితే నిబంధనల ప్రకారం రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వసతి గృహం ఆవరణలోనే భోజనం చేయాలని నియమం ఉన్నప్పటికీ, ఆయన దానిని ఉల్లంఘించారు. దీంతోపాటు, పాఠశాల భవనం,ఆవరణ అపరిశుభ్రమైన స్థితిలో, సరైన నిర్వహణ లేని పరిస్థితులలో ఉండటంతో పాటు, ప్రధాన పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించడంలో ప్రిన్సిపాల్ విఫలమైనట్లు కలెక్టర్ గుర్తించారు.అంతేకాక ? కొందరు ఉపాధ్యాయులు సైతం పాఠశాల సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా గైర్హాజరు అయినట్లు కలెక్టర్ గుర్తించారు. ?పై లోపాలన్నీ ప్రిన్సిపాల్ విధులలో తీవ్రమైన అలసత్వాన్ని,పర్యవేక్షణ లోపాన్ని ,క్రమశిక్షణారాహిత్యా న్ని సూచిస్తున్నాయని,ఇది ప్రభుత్వ నియంత్రణలో నడిచే ఒక రెసిడెన్షియల్ సంస్థకు ఆమోదయోగ్యం కాదని పేర్కొంటూ జిల్లా కలెక్టర్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కు షో కాజ్ నోటీస్ జారీ చేశారు. షో కాజ్ నోటీస్ కు( 3 )రోజుల్లో సరైన వివరణ ఇవ్వాలని లేదంటే క్రమ శిక్షణా చర్యలు తీసుకొంటామని కలెక్టర్ తెలిపారు.

# సోమవారం నాటికి జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు**

**సూర్యాపేట అక్టోబర్ 10 అక్షర కలం ప్రతినిధి:**

శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఆయన ఖరీఫ్ 2025-26 సీజన్ కి సంబంధించి ధాన్యం సేకరణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతానికి జిల్లాలో 298 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఆమోదం తెలిపామని అన్నిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోని సోమవారం లోపు ప్రారంభించాలని,ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశానికి డి ఎస్ ఓ మోహన్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ,డి సి ఓ పద్మ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, ఏ పిడి సురేష్, ఏ డి ఎం బెనర్జీ, ఏ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



# తహసిల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష

**అక్షర కలం నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 10.**

జిల్లాలో ప్రభుత్వ భూముల సమగ్ర వివరాలను సేకరించి భూ భారతి పోర్టల్ లో నమోదు చేసి వాటిని నిషేధిత జాబితాలోకి చేర్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలసి అన్ని మండలాల తహాసిల్దార్ల తో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. మండలాల వారీగా అసైన్డ్ భూములు,ఎండోమెంట్స్, వక్ఫ్ బోర్డులు లేదా ఇతర మత సంస్థలకు కేటాయించిన భూములు, సీలింగ్, భూదాన్ భూముల వివరాలను సేకరించి వాటిని భూ భారతి పోర్టల్ లో నమోదు చేసి నిషేధిత జాబితాలోకి చేర్చాలని తెలిపారు. మండలాల వారీగా ఆయా భూముల వివరాలను తహాశీల్దార్ల ను అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల్లో ఆ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.




**వరి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ తప్పనిసరి**

జిల్లాలో ఈ ఖరీఫ్ వానాకాలం సీజన్ లో వరి ధాన్యం దిగుబడి పెరిగిందని, ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల పై తహసీల్దార్ల పర్యవేక్షణ ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ఆదేశించారు. గత సీజన్ లో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. మండల స్థాయిలో ఏవో, ఏఈఓ, హార్వెస్టర్ లతో తహసిల్దార్లు సమావేశం నిర్వహించి వరి కొనుగోళ్ల ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగించేలా చూడాలన్నారు. వరి ధ్యానంతో పాటు ఈ సారి పత్తి కొనుగోళ్ల విషయంలో ను ఎలాంటి పొరపాట్లు జరగడానికి వీలులేదని, కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఆర్డీవో రామచందర్ నాయక్, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి, పౌరసరఫరాల శాఖ అధికారులు సైదులు, బాల్ రాజ్, అన్ని మండలాల తహా సిల్దారులు పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించండి మహాప్రభో - వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల ఆందోళన



**అక్షర కలం నాగార్జున సాగర్ ప్రతినిధి..**

నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి సిబ్బంది కి పదవ తారీకు వచ్చిన జీతాలు చెల్లించడం లేదంటూ ఉద్యోగుల ఆందోళన. వైద్య విధాన పరిషత్ లొ పనిచేస్తున్న తమకు సాధారణ ఉద్యోగులతో పాటుగా ప్రతినెలా ఒకటవ తారీఖున జీతాలు చెల్లించాలంటూ ఈరోజు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ స్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో రెగ్యులర్ సిబ్బంది 70 మంది ఉండగా కాంట్రాక్ట్ మరియు క్యాజువల్ సిబ్బంది 80 మంది వరకు పనిచేస్తున్నారు. వీరికి ప్రతినెల 10వ తారీకు తర్వాతనే జీతాలు వేస్తున్నారని, దీంతో తాము సకాలంలో ఈఎంఐలు చెల్లించలేక, పిల్లల ఫీజులు చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమలానెహ్రూ ఏరియా ఆసుపత్రి రెగ్యులర్ కాంట్రాక్టు వర్కర్స్ పాల్గొన్నారు.

# మల్లికార్జున ఖర్గేను పరామర్శించిన మంత్రి వివేక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10:**



కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను న్యూఢిల్లీలో గురువారం రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో రాష్ట్ర అభివృద్ధి, యువత ఉపాధి అవకాశాలు తదితర వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, తెలంగాణ యువత దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కీలకపాత్ర పోషిస్తున్నారని వివరించారు. రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ (బిఏ), గోథే జెంట్రమ్ హైదరాబాద్, జర్మనీ ప్రముఖ కంపెనీల భాగస్వామ్యంతో టామ్కామ్ ప్రాజెక్టును విజయవంతంగా ముందుకు తీసుకు తీసుకెళ్తున్నట్లు వివరించారు. అస్బిల్డింగ్ ప్రోగ్రాం కింద టెక్నికల్ ట్రేడ్స్, లాజిస్టిక్స్, కన్స్ట్రక్షన్ వంటి రంగాల్లో అత్యంత శిక్షణ అందిస్తున్నామన్నారు. అదేవిధంగా ట్రిపుల్ వన్ ప్రాజెక్టు కింద జర్మనీ సహకారంతో అర్హత కలిగిన తెలంగాణ నర్సులకు ఉచితంగా జర్మన్ భాష శిక్షణ అందించి, జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. బ్రిడ్జింగ్ బార్డర్స్ ప్రోగ్రాం తో నర్సింగ్ విద్యార్థులకు డిగ్రీతోపాటు జర్మన్ భాషలో శిక్షణ అందజేస్తున్నామన్నారు. ఈ పైలట్ ప్రాజెక్టును నిమ్స్, టిఎస్ఆర్టిసి నర్సింగ్ కళాశాలలో విజయవంతంగా ప్రారంభించామని తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ అరుణాచలేశ్వరున్ని దర్శించుకున్న మరికల్ గ్రామస్తులు .

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10,**



నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రామస్తులు శుక్రవారం నాడు అరుణాచలేశ్వరున్ని దర్భించుకొని మొక్కును చెల్లించుకున్నారు. వేద పండితులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని వారు వివరించారు. అరుణాచలేశ్వరున్ని ఆశీర్వాదం పొందిన వారిలో మరికల్ గ్రామానికి చెందిన మరికల్ మాజీ సర్పంచ్ జి.జగదీష్, అడ్వకేట్ అయ్యప్ప, బస్వరాజ్, పొగాకు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కార్యాలయానికి రావాలంటే భద్రంగా నడవాలి

**నాంపల్లి, అక్టోబర్ 10 అక్షర కలం ప్రతినిధి :**



నాంపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో నిత్యం సమస్యలపై రైతుల బాధలు పరిష్కరించుకునే క్రమంలో అనేక మంది రైతులు వస్తూ పోతూ ఉంటారు కానీ భద్రంగా నడవకపోతే భూమి సమస్య పరిష్కారం ఎప్పుడైతదో కానీ ఏ మాత్రం జాగ్రత్త లేకుండా నడిస్తే అంతే సంగతి. తాసిల్దార్ కార్యాలయంలోని ఇలాంటి సమస్య ఉంటే మరి పరిష్కారం చూపే నాథుడు ఎవరో వివేచి చూడాలి

# బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10:**

బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ సమాజ్, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మనోహర్ లు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ బీసీలకు రావాల్సిన హక్కులు రాకపోవడం వల్ల బీసీలు వెనుకపాడుకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో అనేక బిసి ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లను కల్పిస్తూ జీఓ ను తీసుకురావడం జరిగిందని, ఈ మేరకు స్థానిక సంస్థ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు కల్పిస్తూ ముందుకు పోతున్న తరుణంలో అగ్రవర్ణాలకు చెందిన రెడ్డిలు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీఓ కు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించారు. గురువారం హైకోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ లను, స్థానిక సంస్థ ఎన్నికలను సైతం నిలిపివేయడం జరిగిందని వివరించారు. ఈ తీర్పు బీసీ మెజార్టీ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఇప్పటికైనా మెజార్టీ ప్రజలైన బీసీ లకు అనుకూలంగా వ్యవహరించి, బీసీ లకు దక్కాల్సిన విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు అందరూ ఏకతాటిపైకి వచ్చి, బీసీ ప్రజలకు రావాల్సిన రిజర్వేషన్లు సాధించడంలో ముందు బాగాన ఉండాలని పిలుపునిచ్చారు. లేనిపక్షంలో బీసీ ప్రజల ముందు దోషులుగా నిలబెడతామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా హైకోర్టుకు అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల పై తమ అభిప్రాయం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం అన్ని బీసీ సంఘాలను, అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని, బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో పెట్టడం కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు బీసీల ప్రజల మనోభావాలతో చెలగాట మాడితే రాబోయే కాలంలో రాష్ట్రాన్ని స్తంభింప చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అగ్రవర్ణాలు సైతం బీసీలకు రావాల్సిన హక్కులకు అడ్డుపడితే అగ్రవర్ణ ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఓట్లతో బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కర్నే శ్రీధర్, ఏదునూరి రమేష్, విద్యార్థి ఉద్యమ నాయకుడు చేరాల వంశీ, బొలిశెట్టి లక్ష్మణ్, గరిగే చేరాలు, వైద్య భాస్కర్, వైద్య రవి, కట్కోజుల రమణాచారి, వికంటి రవీందర్, నరసింహ చారి, రాళ్లబండి రాజన్న లు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గ, ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య కు చేసుకున్నాడు. రామన్నపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన నల్ల శంకర్ (22) ఇంట్లో ఉన్న వంట గదిలో ఉన్న పైకప్పు పైపుకి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతి చెందిన యువకుడు డ్రైవర్గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు అని ఈ మధ్యకాలంలో ఒక అమ్మాయితో మాట్లాడుతున్నాడని అనుమానం వ్యక్తం చేస్తూ మృతుని తండ్రి నల్ల యాదయ్య ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్సై డి. నాగరాజు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**వలిగొండ అక్టోబర్ 10 అక్షరకలం:**



మండల పరిధిలోని జాలుకాలువకు చెందిన బీఆరెస్ పార్టీ నాయకులు వడ్డెర సంఘం అధ్యక్షులు ఆలకుంట్ల యాదగిరి ఆధ్వర్యంలో మాజీ వార్డు సభ్యులు ఆలకుంట్ల నరసింహతో పాటు ఆలకుంట్ల మహేష్,సిపిఎం పార్టీ నుండి రాపోలు కృష్ణ,రాపోలు శేఖర్ లు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యకలాపాలకు ఆకర్షితులై స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నూతి రమేష్, నరేందర్ రెడ్డి,అంబాలా నరేందర్,సారాజి కృష్ణ,ఎస్ కె చాంద్ పాషా,బద్దెల రాజ్ కుమార్,మద్దెల కుమార్,కళ్లెం యాదగిరి,జడిగే వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాహన అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దు

సూర్యాపేట అక్టోబర్ 10 అక్షర కలం ప్రతినిధి :



కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం వేయించడం మోటారు ట్రాన్స్పర్ చట్టరీత్యా విరుద్ధం అని సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అన్నారు, జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించి గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిలిం తీపిస్తున్నట్లు తెలిపినారు. బ్లాక్ ఫిలిం వెనుక నేర సంఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. వీటిని నిర్మూలించడంలో భాగంగా ఈరోజు సూర్యాపేట పట్టణ పోలీసులు మరియు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిల్మ్ ని తీసివేయడం జరిగినది అని. కావున వాహనదారులు సహకరించగలరు, ఎవరు కూడా బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దు %జ×% కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

అక్షరకలం

తెలుగు దినపత్రిక









# త్రివిక్రమ్ -వెంకీ కాంబో

## హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్


నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.




# మోహన్ లాల్ చిత్ర రికార్డులు బ్రేక్

## 300 కోట్లు వసూలు చేసని కొత్తలోక


చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాస్తోంది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. 300 కోట్ల క్లబ్‌లో చేరినట్లు టాక్. విడుదలైన నెల రోజులకే ఓటీటీకి వచ్చేస్తున్న తరుణంలో 'కొత్తలోక' మాత్రం ఇంకా థియేటర్‌లోనే ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది. కల్యాణి ప్రియదర్శన్ కీలక పాత్రలో డొమినిక్ అరుణ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. కేవలం రూ.30 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ మూవీ విడుదలైన 40 రోజుల్లో రూ.300 కోట్లు వసూలుచేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మోహన్‌లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ఈ ఏడాది వచ్చిన 'ఎల్2: ఎంపురాన్' ఇప్పటివరకూ మలయాళంలో అత్యధిక వసూళ్లు (రూ.265.5 కోట్లు) రాబట్టిన చిత్రంగా ఉండేది. ఆ రికార్డును 'కొత్తలోక' బద్దలు కొట్టింది. వీటి తర్వాత 'తుడురమ్' రూ.242 కోట్లతో మూడో స్థానంలో ఉంది. డొమినిక్ అరుణ్ కథను నమ్మి నటుడు దుల్కర్ సల్మాన్ పెద్ద సాహసం చేశాడు. 'కొత్తలోక' నటీనటులు, సాంకేతిక వర్గంపై రూ.30 కోట్లు ఖర్చు చేయడం చూస్తే, దుల్కర్ ఆ కథను ఎంతగా నమ్మాడో అర్థమవుతుంది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్రబృందం కష్టపడింది. ఇప్పటివరకూ కల్యాణి ప్రియదర్శన్ నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా కథ, కథనాలు వైవిధ్యంగా ఉండటంతో కేవలం మౌత్ టాక్‌తోనే దూసుకుపోయింది. ఇప్పుడు ఏకంగా మలయాళ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది.




# అప్పట్లో రామ్‌గోపాల్ వర్మ అంటే ఎవరో తెలీదు

## శివ సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపిందన్న శేఖర్ కమ్ముల


ఇండస్ట్రీని 'శివ' సినిమాకు ముందు తర్వాత అని చూడొచ్చని ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'శివ' మరోసారి అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసందే. నవంబర్ 14న ఈ సినిమా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమా రోజులను గుర్తుచేసుకున్నారు. అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో తనకు తెలియదన్నారు. టాలీవుడ్ చరిత్రలో మలుపుతిప్పిన సినిమాగా గుర్తింపు పొందింది 'శివ'. నాగార్జున హీరోగా, రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపింది. 1989లో విడుదలైన ఈ సినిమా, సాంకేతికంగా, కథా పద్ధతిలో, మేకింగ్‌లో విప్లవాత్మక మార్పులను తెచ్చింది. యాక్షన్ చిత్రాలకే కాదు,






# ప్రేమంటే మూవీ నుంచి దోచావే పాట విడుదల

ప్రియదర్శి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ప్రేమంటే'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్నారు. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'దోచావే నన్నే నువ్విలా..' అనే పాటను విడుదల చేశారు.




# బద్రీనాథ్‌తో 40కోటు బొక్క: అల్లు అరవింద్

అల్లు అర్జున్ ఇప్పుడు ఐకాన్ స్టార్ గా ఇండియా రేంజ్ లో దూసుకుపోతున్నాడు. పుష్ప సినిమా తర్వాత ఆయనకు పాన్ ఇండియా మార్కెట్ బాగా పెరిగింది. వందల కోట్ల బిజినెస్ చేస్తోంది ఆయన సినిమా. అయితే ఈ స్థాయిలో బన్నీ సినిమాలు చేస్తుంటే.. ఆయన వల్ల అల్లు అరవింద్ 40 కోట్లు నష్టపోయాడు. బద్రీనాథ్ మూవీ విషయాన్ని అల్లు అరవింద్ స్వయంగా ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. అల్లు అర్జున్ హీరోగా వివి వినాయక్ డైరెక్షన్లో వచ్చిన భారీ బ్జడెట్ మూవీ బద్రీనాథ్. అయితే ఈ సినిమాను ముందు అల్లు అరవింద్ రిజెక్ట్ చేశాడంట. కానీ అల్లు అర్జున్ ఇందులోని యాక్షన్ సీన్స్ కోసం పట్టుబట్టి మరి చేశాడు. ఈ సినిమా రిజల్ట్ ఎందుకో తేడా కొడుతుందని ముందు నుంచి అరవింద్ చెబుతూనే ఉన్నాడంట. సినిమాకు బ్జడెట్ అనుకున్న దానికంటే రెండింతలు ఎక్కువైంది. అప్పుడున్న బన్నీ మార్కెట్ కుమించి బ్జడెట్ అయింది.



# కృష్ణ బ్రిడ్జి చెక్ పోస్ట్ ను పరిశీలించిన: మక్తల్ సి ఐ రామ్ లాల్



అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,10.

నారాయణపేట జిల్లా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణ బ్రిడ్జి బార్డర్ చెక్పోస్ట్ ను మక్తల్ సి ఐ రామ్ లాల్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బందిని ఆయన పర్యవేక్షించి వాహనాల తనిఖీల విధానం, భద్రత ఏర్పాట్లు తనిఖీ నిర్వహించి, చెక్పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం వాహనాలు తనిఖీ నిర్వహించాలని, వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. అనంతరం మక్తల్ సిఐ రామ్ లాల్, ఎస్ఐ %నావీ% నవీద్ వారి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు.వాహన పత్రాలు, అనుమతులు మరియు ప్రయాణికుల వివరాలను సక్రమంగా పరిశీలించి, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించారు. సరిహద్దు ప్రాంతమవుతున్నందున అక్రమ రవాణా, అనధికారిక వస్తువుల కదలికను అరికట్టేందుకు పోలీసులు ఈ తనిఖీలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజలు పోలీసు తనిఖీలకు సహకరించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలను గమనిస్తే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం అందించాలని సిఐ రామ్ లాల్ తెలిపారు.

# ఓట్ చోరీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.- ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి.

అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,10.



ఓకే ఇంటి నెంబర్ పై పదుల సంఖ్యలో ఓటర్లుగా నమోదు చేసుకుంటూ కొందరు ఓటు చోరీకి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి ఆరోపించారుశుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి. సలీం ఆధ్వర్యంలోఓట్ చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఓట్ చోరీ కి వ్యతిరేకంగా ఎమ్మెల్యే సంతకం చేసి, సంతకాల సేకరణ




కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటు చోరీ చేయడమంటే దేశ పౌరుల హక్కులను దొంగలిస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నం చేస్తున్నదని, మహారాష్ట్ర,కర్ణాటక లలో ఓటు చోరీ జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా నిరూపించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ని టార్గెట్ చేసుకొని కొన్ని రాష్ట్రాల్లో ఓట్లను అక్రమంగా తొలగిస్తున్నారన్నారు. ఉద్దేశ్య పూర్వకంగా ఓట్ల తొలగింపును కొందరు ప్రైవేట్ వ్యక్తులు చేస్తున్నట్టు బహిర్గతం కావడం ఆందోళన కల్గిస్తున్న విషయమన్నారుఓటు చోరీ పై కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోరీ ఉద్యమానికి దేశ ప్రజలందరూ మద్దతూ తెలపాలని కోరారు అందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన వోట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ప్రతి గ్రామం మరియు వార్డ్ లో ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి. వేణుగోపాల్, సుధాకర్, నాగరాజు,మార్కెట్ వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు,ఆర్టిఏ బోర్డు సభ్యుడు పోషల్ రాజేష్, సీనియర్ నాయకులు గందే. చంద్రకాంత్, మనోహర్ గౌడ్,హరి నారాయణ భట్టాడ్,కోట్ల రవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు మహేష్,రమేష్, మారుతి,మరియు యోసెఫ్,గౌడ్,డా.సాయిబాబు మహిళావిభాగం జిల్లా మరియు పట్టణ అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి,శారద,సంధ్యరెడ్డి,జిల్లా యూత్ అధ్యక్షులు కోట్ల.మధుసూదన్ రెడ్డి, కుర్వ మనోజ్, బండి అనంద్,సునీల్,సిద్దన్ లక్ష్మణ్,మసి పవన్, మాజిద్ పాషా, హసనుద్దీన్,సత్యా రెడ్డి, మధు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్లే హైకోర్టు స్టే.

– కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డ ధన్వాడ మండల బి ఆర్ ఎస్ నాయకులు.

అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,10.

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల విషయంలో జీ.వో.నెం 9 ను శాస్త్రియ పద్ధతిలో కాకుండా తమకు ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరించడం వల్లే హైకోర్టు స్టే ఇవ్వాల్సి వచ్చిందని ధన్వాడ బీఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు మండిపడ్డారు..శుక్రవారం మండల కేంద్రమైన ధన్వాడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారుకాంగ్రెస్ ప్రభుత్వం బీసీల మీద సవతి తల్లి ప్రేమ ఒలకబోస్తుందని నిజంగా బీసీల మీద కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఉంటే రేవంత్ రెడ్డి కి దమ్ముంటే బీసీని ముఖ్యమంత్రి చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్లు బీజేపీ %ం% కాంగ్రెస్ పార్టీలు కలిసి ఆడుతున్న నాటకమని, కేవలం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు,రైతు వ్యతిరేకత, ప్రజా వ్యతిరేకత నుంచి తెలంగాణ ప్రజల దృష్టిని మరల్చడానికే ఈ బీసీ రిజర్వేషన్ల డ్రామా అని బీసీ నాయకులు కాంగ్రెస్ బీజేపీలపై ధ్వజమెత్తారు.. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని బీసీలను మోసం చేయాలని చూస్తే బీసీలతో ఆడుకుంటే బీసీలంతా కలిసి కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామన్నారు.. ఈ సమావేశంలోధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వడ్ల శాంతి కుమార్, జనరల్ సెక్రటరీ కె.చంద్రశేఖర్,పార్టీ సీనియర్ నాయకులు జుట్ల సత్యనారాయణ గౌడ్,టి.శ్రీనివాస్ గౌడ్, ఫారెస్ట్ శ్రీనివాస్ గౌడ్,గండి రాజు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



# దక్షిణ అయోధ్యకు “నూతన” శోభ

## భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

## ఆలయ విస్తరణ,ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

## టిటిడి ఆధ్వర్యంలో ఖమ్మంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం సోమవారం స్థల పరిశీలన,త్వరలో పనులు ప్రారంభం

## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి”తుమ్మల” సమీక్ష







అక్షర కలం/ హైదరాబాద్:

దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయానికి నూతన శోభ సంతరించుకోనుందని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పనులు శరవేగంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఆయన మాటల్లో ఇలా....

### మాడ వీధుల విస్తరణకు దిశానిర్దేశం...

“ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయింది. ఇప్పుడు ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.

### ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన....

ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. “భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. దీనిలో ఏ దశలోనూ నిర్లక్ష్యం ఉండరాదు” అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

### భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం....

భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు.

### అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ....

ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు.భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల, రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష్యం...

రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు.ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది. ఆలయాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం” అని మంత్రి స్పష్టం చేశారు.ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణంతిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోసం మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. “సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ కొత్త ఆలయ నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుమల తత్వం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు.

# ప్రజలను గూడ్స్ వాహనాల్లో రవాణా చేయరాదు.- టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు.

అక్షర కలం/నారాయణ పేట జిల్లా ప్రతినిధి అక్టోబర్, 10.



ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో నారాయణపేట పోలీసులు ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించి ప్రజలను, కూలీలను, చిన్న పిల్లలను గూడ్స్ వాహనాలలో రవాణా చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారుప్రజల రక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రజలను గూడ్స్ వాహనాల్లో తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. శుక్రవారం రోజు టౌన్ లో కూలీలను తరలిస్తున్న గూడ్స్ వాహనాలను పట్టుకుని వారికి అవగాహన కల్పించి ఆర్టీఓ గారికి అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూరవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి వాటిలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు.వాహనదారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుసరించరాదని కోరారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు, ఆటోలు, టాక్సీల వంటివి వాడాలి అని మీ ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి అని గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలు

తిరుమలగిరి సాగర్, అక్టోబర్ 10 అక్షర కలం ప్రతినిధి :



మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలను మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి బాణాసంచాలు కాల్చి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్, బిక్క నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చెవ్వ నాసర్ రెడ్డి , నా గండ్ల వెంకటరెడ్డి, కోటిరెడ్డి, నందా నాయక్, వనమాలు, అంజనేయులు, ఎల్లయ్య, గోపి, నాగరాజు, రవి ,జీవన్, రామంజి ,మహేష్ , స్వామి నాయక్ పాల్గొన్నారు.



# అక్టోబర్ 13వ తేదీ నుండి ప్రజావాణి కొనసాగింపు..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10:



రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం అక్టోబర్ 13వ తేదీ నుండి యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# సమాచార హక్కు చట్టాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10:

సమాచార హక్కు చట్టంలో అందిన దరఖాస్తులకు సంబంధించిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం అర్జీదారులకు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారులతో సమాచార హక్కు చట్టం – 2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకమని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అందించాలని, అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. ఈ చట్టం అమలు ద్వారా పని సామర్థ్యం పెరుగుతుందని, దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. అధికారులు సమాచార చట్టాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలని, ప్రజా సంఘాల సభ్యులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్జీదారులు కోరిన సమాచారాన్ని అందించడం




ద్వారా ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి అంశంపై అవగాహన కలిగిన పౌరులు సమాజాభివృద్ధికి పునాది లాంటి వారని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రతి భారత పౌరులకు వర్తిస్తుందని, ఈ చట్టాన్ని వినియోగించుకుని సమాచారం తెలుసుకోవడం ద్వారా మాట్లాడడం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన కల్పించి పూర్తి సమాచారం తెలియజేయడం ద్వారా పారదర్శకమైన ప్రభుత్వ పాలన ప్రజలకు అందుతుందని తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం

# అవగాహన సదస్సును విజయవంతం చేయాలి



**నల్లగొండ అక్టోబర్ 10 అక్షర కలం ప్రతినిధి :**

సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం నల్లగొండలోని అంబేద్కర్ యూనివర్సిటీ వద్ద సమాచార హక్కు పరిరక్షణ చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం కోసం తెచ్చిన సమాచార హక్కు చట్టం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2005 లో వచ్చిన ఈ చట్టం పై సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎన్నో కార్యక్రాలు చేసిందని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు అవగాహన సదస్సులు, ర్యాలీలు, ప్రదర్శనలు, సమావేశాలు, చర్చాగోశ్రీలునిర్వహించమని తెలిపారు. ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నెల 12 న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు చట్టం పై నిర్వహించే సదస్సుకు విద్యావంతులు, విద్యార్థులు, మహిళలు, యువకులు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. ఏ ఏ.ఖాన్, యాదగిరిగౌడ్, షరీఫ్, కన్నెకంటి చారి, నరహరి, మహేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెద్దలరా మా ఆకలి కేకలు మీకు వినపడవా?

**ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలిఏబీవీపీ మరికల్ – శాఖ'**

**అక్షర కలం/ నారాయణ పేట జిల్లా ప్రతినిధి**

**అక్టోబర్,10.**



మరికల్: మరికల్ మండలాన్ని సాధించుకొని అనేక సంవత్సరాలు గడుస్తున్నా, ప్రభుత్వ కళాశాల మాత్రం ఏర్పాటు కాలేదు!ప్రభుత్వాలు మారినా, మరికల్ మండలం విద్యార్థుల బతుకులు మాత్రం మారలేమా విద్యార్థుల కల నిజం కావాలి అంటే, ప్రభుత్వ కళాశాల నిర్మాణం కావాలి!మా గ్రామం,మా కళాశాల,మా దేశంన్నవిద్యార్థి శక్తి,దేశ శక్తి,! ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలి మా పేద విద్యార్థుల బతుకులు మార్చాలిన్నిఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నగర కార్యదర్శి యజ్ఞ భరత్ మాట్లాడుతూ పై అధికారులు స్పందించి ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలి, మరి అలాగే ఏబీవీపీ నాయకులు సూరీటీ.బన్నీ మాట్లాడుతూ 500 కు పైగా పేద విద్యార్థులు ఇతర జిల్లాలకు వెళ్లి చదువుకోవడం మన మండలానికి చాలా బాధాకరం అంటూ ఈ కార్యక్రమంలో రాకేష్,రాయుడు,బాలరాజ్,రవి పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్లే హైకోర్టు స్టే.

**– కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డ ధన్వాడ మండల బి ఆర్ ఎస్ నాయకులు.**

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్,10.**



కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల విషయంలో జీ.వో.నెం 9 ను శాస్త్రియ పద్ధతిలో కాకుండా తమకు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం వల్లే హైకోర్టు స్టే ఇవ్వాల్సి వచ్చిందని ధన్వాడ బీఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు మండిపడ్డారు..శుక్రవారం మండల కేంద్రమైన ధన్వాడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారుకాంగ్రెస్ ప్రభుత్వం బీసీల మీద సవతి తల్లి ప్రేమ ఒలకబోస్తుందని నిజంగా బీసీల మీద కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఉంటే రేవంత్ రెడ్డి కి దమ్ముంటే బీసీని ముఖ్యమంత్రి చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్లు బీజేపీ %ం% కాంగ్రెస్ పార్టీలు కలిసి ఆడుతున్న నాటకమని, కేవలం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు,రైతు వ్యతిరేకత, ప్రజా వ్యతిరేకత నుంచి తెలంగాణ ప్రజల దృష్టి మరల్చడానికే ఈ బీసీ రిజర్వేషన్ల డ్రామా అని బీసీ నాయకులు కాంగ్రెస్ బీజేపీలపై ధ్వజమెత్తారు.. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని బీసీలను మోసం చేయాలని చూస్తే బీసీలతో ఆడుకుంటే బీసీలంత కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామన్నారు..ఈ సమావేశంలోధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వడ్ల శాంతి కుమార్, జనరల్ సెక్రటరీ కె.చంద్రశేఖర్,పార్టీ సీనియర్ నాయకులు జుట్ల సత్యనారాయణ గౌడ్,టీ.శ్రీనివాస్ గౌడ్, ఫౌరెస్ట్ శ్రీనివాస్ గౌడ్,గండి రాజు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 13న ఉచిత హోమియోపతి వైద్య శిబిరం ..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10:**

జాతీయ ఆయుష్ పథకంలో భాగంగా అక్టోబర్ 13న జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న హోమియోపతి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఆయుష్ శాఖ, వైద్య శిబిరం



ఇంచార్జ్ డా, సిహెచ్. స్పందన శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత హోమియోపతి వైద్య శిబిరం, ఆరోగ్య అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**సోమవారం నుంచి 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్**

**నగర వ్యాప్తంగా రోడ్లను పూర్తిగా శుభ్రం చేయాలి**

**100 శాతం డ్రైయిన్ పూడికతీత పనులు పూర్తి చేయాలి**

**ప్రైవేట్ ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకునేలా యజమానులకు నోటీసులు జారీ**

**15 రోజులలో ప్రధాన రహదారులపై గుంతలను తొలగించాలి**

**పారిశుధ్య నిర్వహణపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణపై మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో మరింత మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేపట్టేందుకు సోమవారం (అక్టోబర్ 13) నుంచి ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ 10 రోజుల పాటు చేపట్టడం జరుగుతుందని అన్నారు. నగర వ్యాప్తంగా పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేయాలని, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జవాన్ నుంచి సహాయ కమిషనర్ వరకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసిన తర్వాత ముందు, ఆ తరువాత తేడాను తెలియజేసేలా ఫోటోలు తీయాలని, ప్రత్యేక పారిశుధ్య నిర్వహణకు అవసరమైన అదనపు లేబర్, ఎక్విప్మెంట్ అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. జవాన్ వారీగా రోజుకు ఏ ప్రాంతంలో ఎన్ని కిలోమీటర్ల రోడ్లు శుభ్రం చేస్తున్నారు తెలియజేసేలా ప్రాఫార్మా తయారు చేయాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ క్రింద శానిటేషన్ నిర్వహించిన ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అక్కడ ఎటువంటి మార్పు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిస్తే సంబంధిత జవాన్, ఇతర అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ సందర్భంగా శానిటేషన్ జవాన్, సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు జవాన్ తన పరిధిలోని పారిశుధ్య కార్మికులు ఉదయం సకాలంలో రిపోర్ట్ చేసేలా చూడాలని, అందరికంటే ముందే జవాన్ వచ్చి ఫీల్డ్ లో ఉండాలని, వార్డు అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా ఉన్న డ్రైయిన్ పూడిక తీత పనులు చేపట్టాలని అన్నారు. ఏ రోజు తీసిన పూడికతీత అదే రోజు అక్కడి నుంచి తొలగించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పబ్లిక్ పార్క్, బస్ స్టాప్స్, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా శుభ్రం చేయాలని అన్నారు. నగరంలో ఉన్న ఖాళీ స్థలాలను 100 శాతం శుభ్రం చేయాలని, అక్కడ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. ప్రైవేట్ ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకునేలా యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. రోడ్డు మీద నిర్మాణ వ్యర్థాలు, ఎక్కడ ఇసుక, కంకర వంటి నిర్మాణ పదార్థాలు ఉండటానికి వీలు లేదని అన్నారు. నగరంలో ఎక్కడ పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న ఎపాత్ లను నీటితో కడిగి శుభ్రం చేయాలని అన్నారు. నగరంలో హోటల్స్, వ్యాపార, వాణిజ్య సంస్థల బయట ఎక్కడైనా చెత్త వేసినట్లయితే వారి లైసెన్సులు రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ద్వారా వచ్చిన మార్పు స్పష్టంగా తెలియజేసేలా రికార్డు మెయింటెయిన్ చేయాలని అన్నారు. ప్రతి చోట శుభ్రం చేయడానికి ముందు, తర్వాత పరిస్థితులను వివరించేలా ఫోటోలు తీయాలని అన్నారు. 10 రోజులకు సంబంధించి జవాన్ కు కార్యాచరణ అందించాలని అన్నారు. నగరంలో 15 రోజులలో ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్, జవాన్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**100 శాతం వైద్య సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ ద్వారా నమోదు**

**ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి**

**నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు**

**ఎన్.సి.డి. సర్వే నిర్వహణపై వైద్య అధికారులు దృష్టి సారించాలి**

**వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ను జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ఆన్ లైన్ చేసి 100 శాతం మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రసవ సమయంలో తల్లి మరణాలకు సంబంధించి కేసులు పరిశీలిస్తే రెండవ ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేసుకున్నట్లు తేలిందని, దీనికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. గత సంవత్సర కాలంగా ప్రతి ఆశా కార్యకర్త పరిధిలో మొదటి, రెండు ఏ.ఎన్.సి. చెక్ అప్ ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగిన కేసుల పరిశీలించి రిపోర్టు అందించాలని, దీనికి గల బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణీ మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని, ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. అధికంగా సి సెక్షన్ జరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల పై నిఘా పెట్టాలని, ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు. జిల్లాలో అనవసరంగా సి సెక్షన్ డెలివరీలను చేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశా కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీ ను ఫాలో అప్ చేస్తూ ఉచితంగా మన ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యలు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వే నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. గత సంవత్సరం కంటే 58 శాతం డెంగ్యూ కేసులు నేడు తగ్గాయని, దీనికి కృషి చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. పారిశుధ్య సమస్యల వల్ల కేసులు అధికంగా నమోదవుతున్న గ్రామాల జాబితా అందించాలని అన్నారు.టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు. డయాగ్నోస్టిక్ హబ్ నిర్వహణకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని, ప్రతి రోజూ పూర్తి సామర్థ్యంతో టీ–హబ్ పని చేయాలని అన్నారు.పి.హెచ్.సి. పరిధిలో సికిల్ సెల్ అనీమియా క్యారియర్స్ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, వివిధ ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు బయటపడింది- ఆకోజు సునీల్ కుమార్

**అక్షర కలం/ భద్రాచలం**



బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు వెలువరించిన తీర్పుపై స్పందించిన భద్రాచలం మండలం బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి మళ్లీ బహిర్గతమైంది. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సరైన చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా, రెండేళ్లుగా బీసీలను మోసం చేస్తూ నాటకాలు ఆడింది.తమ అనుకూల వ్యక్తుల ద్వారా కోర్టులో కేసులు వేయించి, నిన్న కావాలనే హైకోర్టులో విచారణను ఇవాల్టికి వాయిదా వేయించి%ౌ% ఇవాళ కోర్టు నుండి స్టే తెచ్చుకుంది అనేది స్పష్టమైంది. ఇది కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాల పట్ల ఎలాంటి నిజమైన నిబద్ధత లేకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే వ్యవహరిస్తోందన్నది మరోసారి రుజువైంది.అలాగే, ఆయన మరింతగా పేర్కొంటూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీ సామాజిక వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీలకు నిజమైన న్యాయం చేయడంలో విఫలమైంది. ఈరోజు హైకోర్టు తీర్పుతో వారి అసలు ఉద్దేశం బట్టబయలైంది అన్నారు. అసెంబ్లీలో బారాస శాసనసభ్యులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఒకసారి రాజ్యాంగబద్ధంగా అని మరొకసారి పార్టీ పరంగా అని మరొకసారి జీవో ద్వారా అని రకరకాలుగా మంత్రులు మాట్లాడుతున్నారని అన్నారు బీసీల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలుస్తుందని, ఈ అంశంలో బీసీ వర్గాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని ఆకోజు సునీల్ కుమార్ స్పష్టం చేశారు.

# యూట్యూబ్ చూసి హత్య.. స్నేహితుడిని ముక్కలుగా నరికేశాడు!

ఖమ్మంలో స్నేహితుడి దారుణ హత్య

డబ్బు, బంగారం కోసమే ఈ ఘాతుకం

యూట్యూబ్ చూసి హత్యకు ప్లాన్ చేసిన నిందితుడు

తల, మొండెం వేరుచేసి పొదల్లో పడేసిన వైనం

ముఖ్య నిందితుడితో పాటు మరో ఇద్దరి అరెస్ట్

స్వలింగ సంపర్కమే పరిచయానికి కారణమని వెల్లడి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

హత్య ఎలా చేయాలి? సాక్ష్యాలను ఎలా మాయం చేయాలి? అని యూట్యూబ్ లో చూసి నేర్చుకున్న ఓ వ్యక్తి, మరో ఇద్దరితో కలిసి తన స్నేహితుడినే అత్యంత దారుణంగా హత్య చేశాడు.




డబ్బు, బంగారం కోసం ఈ ఘాతుకానికి పాల్ప డ్డాడు. ఈ కిరాతక హత్యకు సంబంధించిన వివరాలను ఖమ్మం ఏసీపీ తిరుప తిరెడ్డి గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు. కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన గట్ల వెంకటేశ్వర్లు (40) హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి కొంతకాలం క్రితం ఖమ్మం గ్రంథాలయంలో ఏపీకి చెందిన పరిమి అశోక్‌తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం స్వలింగ సంపర్కానికి దారితీసింది. అడిగినప్పుడల్లా అశోక్‌కు వెంకటేశ్వర్లు డబ్బులు ఇస్తుండేవాడు. ఎం.ఫార్మసీ చదివిన అశోక్‌కు, స్థానిక ఆసుపత్రిలో పనిచేసే ఓ ఆయాతో వివాహేతర సంబంధం ఉంది. మరోవైపు, వ్యవసాయ పనుల సమయంలో బాలాపేటకు చెందిన పెంటి కృష్ణయ్యతో కూడా అశోక్‌కు పరిచయం ఉంది. ఈ ముగ్గురూ కలిసి వెంకటేశ్వర్లును హత్య చేసేందుకు పథకం వేశారు. వెంకటేశ్వర్లు వద్ద ఉన్న డబ్బు, బంగారం కాజేయాలనే దురుద్దేశంతోనే అశోక్ ఈ హత్యకు ప్లాన్ చేశాడు. హత్య ఎలా చేయాలి, శరీరాన్ని ఎలా ముక్కలు చేయాలో యూట్యూబ్ వీడియోలు చూసి తెలుసుకున్నాడు. పథకం ప్రకారం, గత నెల 15న వెంకటేశ్వర్లు ఖమ్మంలోని అశోక్ గదికి వచ్చి నిద్రపోయాడు. సెప్టెంబర్ 16వ తేదీ తెల్లవారుజామున, నిద్రలో ఉన్న వెంకటేశ్వర్లు గొంతును అశోక్ కత్తితో కోసి చంపేశాడు. అనంతరం, తల, మొండెం వేరు చేసి, మిగతా శరీర భాగాలను కూడా ముక్కలుగా నరికాడు. వాటిని ప్లాస్టిక్ కవర్లలో చుట్టి, దుప్పటిలో మూటకట్టి ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లాడు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి ప్రాంతంలో ఉన్న ముళ్ల పొదల్లో ఆ మూటను పడేశాడు. ఈ నెల 6వ తేదీన స్థానికులకు ఓ మనిషి పుర్రె, ఎముకలు కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. విచారణ చేపట్టిన పోలీసులు అవి వెంకటేశ్వర్లువేనని నిర్ధారించి, లోతుగా దర్యాప్తు చేయగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

## వీధులన్నీ చీకటిమయం.



ప్రత్యేక పాలనధికారి అధికారంలో వీధులన్నీ చీకట్లు.

అక్షర కలం, కొండమల్లేపల్లి.

కొండపల్లి మండల కేంద్రంలో పలు కాలనీలలో విద్యుత్ స్తంభాలకు లైట్లు లేకపోవడంతో కాలనీలన్నీ చీకటిమయం. గ్రామ పంచాయతీ అధికారుల పని ఏ విధంగా ఉంది అంటే స్తంభాలకు లైట్లు లేక ప్రజలు బాధపడుతున్న వారికి ఫోన్ చేస్తే ఎత్తకపోవడం వీధిలైట్లు వేయకపోవడం కుక్కల గురించి పట్టించుకోకపోవడం ఇలా ప్రతిదీ వాళ్ళ పనితీరు మనకు కొట్టొచ్చినట్లు కనబడుతుంది.

## 42శాతం.బిసి రిజర్వేషన్లు అమలు.చేశాకే ఎన్నికలకు వెళ్లాలి ..బొలిశెట్టి రంగారావు

అక్షర కలం/ భద్రాచలం

అంబేద్కర్ సెంటర్లో నిరసన రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు మాట్లాడుతూ నిన్న కోర్టులో స్టే వచ్చిన సందర్భంగా బీసీ ప్రజలంతా ముప్పై మూడు కులాల సంబంధించిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియజేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ సరియైన రాజ్యాంగంలో తొమ్మిది షెడ్యూల్ లో పెట్టాల్సిన రిజర్వేషన్లు జీవో నెంబర్ తొమ్మిది ని తీసి ఎన్నికలకు వెళ్లాలి అనుకున్నప్పుడే ఇది కోర్టు కొట్టేస్తుంది అని తెలిసి కూడా సరైన ఆలోచన చేయకుండా బీసీ నాయకులు జస్టిస్ ఈశ్వరయ్య మాజీ ఐఏఎస్ చిరంజీవి ఈ విధంగా వెళ్తే హైకోర్టులోనే ఇది కొట్టేయబడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలియజేయడం జరిగింది బీహార్ తరహాలో కులగలను చేసి చివరి నెంబర్ తొమ్మిది ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళినప్పుడే బీసీ సమాజానికి అర్థమైందని ఇది కావాలనే ప్రభుత్వం ద్వంద విధానాలతో ముందుకు వెళుతుందని స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీలు నలభై రెండు శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా ముందుకు వెళ్తారని బీసీ సమాజాన్ని మోసం చేయటానికి మరోసారి ప్రభుత్వం ఈ వైఖరి ఆలంబిస్తుందని తమిళనాడు తరహాలో తొమ్మిది షెడ్యూల్లో పెట్టినట్లయితే వెనుకబడిన వర్గాలకు రాజకీయ ఆర్థిక విద్య ఉపాధి రంగాల్లో స్థానం ఉంటుందని వారికి సరైన అవకాశాలు వస్తాయని తెలిసి కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేని జీవో తీసుకొచ్చారని దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు అనుగోజు నరసింహ చారి, కోశాధికారి కోపనాతి శాంతారావు,యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు మేకల మల్లు బాబు యాదవ్, టిఆర్ఎస్ బిసి నాయకులు ఆకుల సునీల్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గంగాధర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగం నిర్మలనందం, నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు మార్కాపురం వెంకన్న, ఏ కుల రామచంద్రరావు, అనుగోజు నాగభూషణం, బండారు వెంకట రమణయ్య, భక్తుల నరసింహయ్య, రామ్మూర్తి, మాగాపు రాజు భాయ్, మల్లాడచక్రి,నల్లపుమల్లికార్జునరావు, పూజారి ప్రవీణ్, వేముల సీతారాం, మల్లాడి శ్రీధర్, బండారి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# చట్టంను మించిన రేవంత్ అహంకారం

రాజకీయ లాభం కోసం రిజర్వేషన్లతో ఆట!

హైకోర్టు స్టే ప్రభుత్వం వైఫల్యానికి చిహ్నం.

బీసీల హక్కులు తాకట్టు!.

జిల్లా మంత్రులు కమిషనర్ కోసమే పని చేస్తున్నారు.

రెండేళ్లు దాటిన జిల్లాలో కనిపించిన ప్రగతి.

కేంద్ర ప్రభుత్వం నిధులను మావి అని చెప్పుకోవడం శోచనీయం.

మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు విధించిన స్టే రాష్ట్ర ప్రజాస్వామ్య చరిత్రలో కాంగ్రెస్ పాలనకు నల్లపేజీగా నిలిచిందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, "రాజకీయ లాభం కోసం చట్టాన్ని తాకట్టు పెట్టిన ఈ ప్రభుత్వం ఇప్పుడు న్యాయస్థానం చేతిలో చెంపదెబ్బ తిన్నది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.రేవంత్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బీసీ వర్గాల మద్దతు సంపాదించాలనే ఉద్దేశంతో తొందరపాటుగా రిజర్వేషన్లను ప్రకటించిందని ఆయన అన్నారు. కానీ ఆ ప్రక్రియలో సుప్రీంకోర్టు స్పష్టంగా సూచించిన 'ట్రిపుల్ టెస్ట్' ప్రమాణాలను విస్మరించిందని కోటేశ్వరరావు మండిపడ్డారు. బీసీ వర్గాల సామాజిక, విద్యా స్థితిగతులపై స్వతంత్ర కమిషన్ నివేదిక లేకుండా, ప్రభుత్వ అంచనాల ఆధారంగా శాతం నిర్ణయించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన తెలిపారు. "ఈ ప్రభుత్వానికి చట్టపరమైన అవగాహన లేకపోవడం కాదు, కావాలనే నిర్లక్ష్యం చేయడం. చట్టం కంటే రాజకీయ లాభం ముఖ్యం అన్న ధోరణి తెలంగాణ పాలనలో స్థిరపడింది" అని ఆయన విసురుగా అన్నారు.హైకోర్టు స్టే వెనుక ఉన్న అసలు కారణం రేవంత్ ప్రభుత్వ అహంకారం, అధికార దుర్వినియోగమేనని కోటేశ్వరరావు అన్నారు. "న్యాయ సలహాలను పట్టించుకోకుండా, అధికారుల సూచనలను పక్కన పెట్టి, కేవలం రాజకీయ ఒత్తిళ్లకు లోనై తీసుకున్న నిర్ణయాలు ఈ అవమానకర పరిస్థితికి దారి తీశాయి. ప్రజాస్వామ్యంలో చట్టం కంటే పెద్దది ఏదీ లేదు. కానీ రేవంత్ ప్రభుత్వం చట్టాన్ని కాళ్ల కింద వేసి పరిపాలన చేస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు.హైకోర్టు స్టేతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయి పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలలో పరిపాలన స్తంభించిందని, ప్రజలకు అవసరమైన సేవలు అందడం కష్టమైందని ఆయన వివరించారు. "ప్రజాస్వామ్యాన్ని కాపాడే హక్కు న్యాయవ్యవస్థదే. అందుకే హైకోర్టు ప్రజల తరఫున మాట్లాడింది. ఇది కేవలం రిజర్వేషన్లపై తీర్పు కాదు –ఇది రేవంత్ ప్రభుత్వ అహంకారంపై తీర్పు" అని కోటేశ్వరరావు పేర్కొన్నారు.బీసీ వర్గాల అసంతృప్తి రోజురోజుకీ పెరుగుతోందని, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్‌పై విరక్తి వ్యాపిస్తున్నదని ఆయన అన్నారు. "బీసీలు అడుగుతున్నారు – మాకు న్యాయం ఎక్కడ? రిజర్వేషన్ల పేరుతో మోసం చేసిన ఈ ప్రభుత్వం నైతిక హక్కు కోల్పోయింది" అని ఆయన హెచ్చరించారు. బీసీ సమాజాన్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇక రాజకీయంగా తట్టుకోలేదని ఆయన వ్యాఖ్యానించారు. కేవలం రాజకీయ లాభం కోసం చట్టాన్ని ఉల్లంఘించే ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి ప్రమాదం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్యాయపరమైన పునాదులు లేకుండా నిర్ణయాలు తీసుకుంది. రాజ్యాంగం చెప్పిన సూత్రాలను విస్మరించింది. ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు తప్పకుండా శిక్షిస్తారు" అన్నారు. "హైకోర్టు తీర్పు కేవలం ఒక కేసు కాదు, ఇది ఒక బోధ. చట్టం పైనే రాజకీయం ఉండాలి. చట్టాన్ని లెక్కచేయని నాయకత్వం ప్రజల విశ్వాసం కోల్పోతుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ప్రధానమైన సమస్యలు అలాగే అయిపోయాయని విమర్శించారు. ముగ్గురు మంత్రులు కూడా కేవలం కమిషన్ కోసం ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. ప్రతి పనిలో కూడా కమిషనర్ తీసుకోకుండా మంత్రులు పనిచేస్తున్న దాఖలాలు ఎక్కడా కూడా కనిపించట్లేదని అన్నారు. అంతే కాకుండా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సైతం మేమే తీసుకువచ్చామని చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నాను.పామాయిల్ సాగు విషయంలో కంపెనీ యజమానులు నకిలీ మొక్కలు పంపిణీ చేసి రైతులను నష్టపరిచినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నకిలీ మొక్కల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారంతో పాటు మొక్కలను కూడా మరల ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న అనేక సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కారం చూపించకపోతే జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన ఎదుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయకులు వీరవల్లి రాజేష్ గుప్తా, కందుల శ్రీకృష్ణ, జిల్లా మీడియా కన్వీనర్ డా..నెల్లూరు బెనర్జీ, బోయినపల్లి సురేష్, రుద్ర గాని మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు వంతెనను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజల రవాణా రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణమే తాత్కాలిక చర్యలు

శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ

చుట్టుపక్కల గ్రామాల ప్రజల రవాణాకు వంతెన అత్యవసరం ....ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

అక్షర కలం నాగార్జునసాగర్ ప్రతినిధి...





ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అనుముల మండలం,పేరూరు వంతెన గురువారం రాత్రి భారీగా నీటి తాకిడికి కొట్టుకపోవడంతో జిల్లా కలెక్టర్ అక్కడికి చేరుకుని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రజా రవాణా అంతరాయం కలగకుండా తక్షణమే తాత్కాలిక పునరుద్దరణకు అంచనాలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారుశుక్రవారం ఆమె నాగార్జునసాగర్ శాసనస భ్యులు కుందూరు జయవీర్ రెడ్డితో కలిసి పేరూరు గ్రామ శివారులోతెగిపోయిన వంతెనను పరిశీలించారు,ఇంజనీరింగ్ అధికారులు,గ్రామస్తులను వివరాలను అడిగి తెలుసుకున్న తర్వాత కలెక్టర్ మాట్లాడుతూ వంతెన తెగిపోవడం వల్ల ప్రజల రవాణాకు,రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే తాత్కాలిక చర్యలు చేపట్టాలని,ఇందులో భాగంగా పేరూరు వంతెనకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు అంచనాలురూపొందించాలని, అలాగే శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. 40 సంవత్సరాల కు పూర్వంనిర్మించిన ఈ వెస్టడ్ కాజ్ వే పై అటువైపు నుండి మదారి గూడెం,ఇటువైపు పేరూరు గ్రామాలను కలుపుతుంది అయితే చుట్టుపక్కల ఉన్న ఏడేనిమిది గ్రామాల ప్రజలు కూడా ఈ వంతెన తెగిపోవడం కారణంగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా ఆమె స్థానిక శాసనసభ్యులతో కలిసి వంతెనను పరిశీలించి తక్షణ చర్యలకు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం హాలియా తహసిల్దార్ కార్యాల యంలో ఇదే విషయంపై మరోసారి శాసన సభ్యులతో కలెక్టర్ చర్చించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చుట్టుపక్కల గ్రామాల ప్రజల రవాణాకు ఈ వంతెన అత్యంత అవసరమని అన్నారు వెంటనే తాత్కాలిక వంతెనకు తక్షణ చర్యలు చేపట్టాలని శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేందర్ డి ఈ సతీష్,ఏ ఈ సాయి రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి,తహసిల్దార్ రఘు,ఎంపీడీవో సుజాత,మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్న బిజెపి భారీ మూల్యం చెల్లించక తప్పదు

– జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

బీసీ బిల్లును 9 వ షెడ్యూల్లో చేర్చకుండా గవర్నర్ దగ్గర రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో పెట్టి ఈసీలకు తీరని అన్యాయం చేసినటువంటి బిజెపి పార్టీ ముమ్మాటికి బీసీల ద్రోహి అని, రాబోయే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించక తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ హెచ్చరించారు. రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు ధర్నాలు ర్యాలీలు చేయబోతున్నామని బి సీలకు ద్రోహం చేసిన ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కృష్ణమాచారి మాట్లాడారు. బీసీల నోటి కాడ కూడుని లాక్కున్న రాజకీయ పార్టీలని వదిలిపెట్టమని అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మాట్లాడుతూ విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల ద్వారా బీసీ బిడ్డల బతుకులు మారుతాయని ఎదురుచూస్తున్న బీసీలకు సాంకేతి కారణాలు చూపించి అన్యాయం చేస్తున్న రాజకీయ పార్టీలు పద్ధతి మార్చుకోవాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల్లో బీసీలు గుణపాఠం చెప్తారని అన్నారు. లిఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు కేతేపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు అమృతం మల్లికార్జున్, కార్యదర్శి మసనం శివ నాగేశ్వరరావు, కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోదేపల్లి వెంకటాచారి ,యువజన విభాగం అధ్యక్షులు కూరపాటి సతీష్, మహిళా విభాగం నాయకురాలు చెన్న ఉమా తదితరులు పాల్గొన్నారు..



# 12న మున్సిపల్ వర్కర్స్ 5వ జిల్లా మహాసభలు..కరపత్రం ఆవిష్కరణ

**నల్లగొండ, అక్టోబర్ 10 అక్షర కలం ప్రతినిధి :**

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ %ఉ% ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నల్లగొండ జిల్లా 5వ మహాసభలు నల్లగొండ పట్టణం దొడ్డి కొమరయ్య భవన్ లో అక్టోబర్ 12న జరుగుతున్నయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎండి సలీం తెలిపారు. శుక్రవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా ఉన్న 8 మున్సిపాల్టీల నుండి వివిధ రకాల పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులందరిని పర్మినేంట్ చేయాలని, 2వ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించి కేటగిరీల వారిగా అమలు చేయాలని, స్థానిక సంస్థల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే బడ్జెట్లను పెంచాలనే డిమాండ్ల పరిష్కారానికై భవిష్యత్ పోరాటాలను రూపెందించేందుకు జిల్లా 5వ మహాసభలు వేదిక కాబోతున్నాయని అన్నారు. డెంగ్యూ, మలేరియా, కలరా వంటి అంటువ్యాధులు ప్రభలినా ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా పరిసర ప్రాంతాలన్ని శుభ్రం చేస్తూ తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మున్సిపల్ కార్మికులు నిరంతరం సేవలందిస్తున్నారని అన్నారు. మున్సిపల్ కార్మికుల శ్రమ ఫలితంగా పట్టణాలు, వ్యాపారాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అవార్డులు, రివార్డులు వస్తున్నప్పటికీ ఆ ఫలితాలలో కార్మికుల శ్రమను గుర్తించడం లేదని ఆరోపించారు. మా యునియన్ గత 3 దశాబ్దాల పోరాటాల ఫలితంగా మున్సిపల్ కార్మికులకు ట్రెజరీల ద్వారా వేతనాల చెల్లింపు, పిఆర్సిలో వర్తింపు, కాంట్రాక్ట్ కార్మికులకు పని భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ లాంటి సమస్యలను సాధించిందని, అయినా ఇంకా ఎన్నో సమస్యలను మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్నారని అన్నారు.మున్సిపల్ కార్మికుల పర్మినెంట్,



కనీస వేతనం రూ.26,000/-లు అమలు, కేటగిరీల వారీగా వేతనాల చెల్లింపు, అర్హత కల్గిన వారికి ప్రమోషన్లు, ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు రూ.20 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం, 60సం?లు వయస్సు పైబడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, మున్సిపల్ కార్మికులందరికీ వారాంతపు, క్యాజువల్ సెలవులతో పాటు బోనస్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, స్థానిక సంస్థలను పరిరక్షించాలని, 73, 74 రాజ్యాంగం సవరణ ప్రకారం నిధులు-విధులు సంపూర్ణ అధికారాల అమలుకై అక్టోబర్ 12 న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు 5వ మహాసభల్లో భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య టౌన్ కన్వీనర్ అవుట రవీందర్ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కార్యదర్శి పెరికృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ సహాయ కార్యదర్శి పందుల లింగయ్య సభ్యులు తీగల ఎల్లమ్మ యాదయ్య జానమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఏటీసీలో శిక్షణతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట

- మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్
- మండలం కేంద్రంలోని...
- అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.....







**మెదక్, అక్టోబర్ 10 (అక్షర కలం):-**

శుక్రవారం జిల్లా కేంద్రంలోని హవేలి ఘనపూర్ మండలం లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ. టి. సి సెంటర్ మొత్తం కలియ తిరిగి సౌకర్యాలను జరుగుతున్న వివిధ పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వివిధ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలో ఉన్న అధునాతన మిషనరీ గురించి వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఏటీసీ శిక్షణ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ సందర్శనలో కలెక్టర్ వెంట ఏ టి సి సెంటర్ నిర్వాహకులు. సిబ్బంది పాల్గొన్నారు.

## .ఆలోచనలు చాలా గొప్పగా ఉంటేనే విజయం సాధ్యం

### మూవీ ఆడియో లాంచ్ లో

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**( అక్టోబర్ 10) అక్షర కలం :**

అశోక హోటల్ లో జరిగిన డ్రీమ్ బిగ్ ఆడియో మరియు వీడియో రిలీజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫిజియోథెరపిస్ట్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ఎల్ ఎన్ .డాక్టర్ రామక్రిష్ణ పెరుమాండ్ల ముఖ్య అతిథిగా విచ్చేసి ఆత్మీయ అతిథుల మధ్య విడుదల చేయడం జరిగింది . ముఖ్య అతిథి డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల మాట్లాడుతూ డా. రావుల రామకృష్ణ గారి సినిమా పాటలు ఎంతో ప్రేరేపించాయని, ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు సమాజానికి ఉపయోగపడే సోషల్ భావాలు ఉన్న సినిమాలకు ప్రోత్సాహం ఇస్తున్నారని అన్నారు. ఆలోచనలు గొప్పగా ఉంటేనే విజయం సాధ్యమని, ఆలోచనలకు అనుగుణంగా కష్టపడి నిజాయితీతో పనిచేయాలని, ముందు ముందు బావి తరాలకు ఉపయోగపడే సినిమాలు చేయాలని దానికి మా వంతు ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని, అన్నిటికంటే ముఖ్యంగా ఫిజియోథెరపిస్టు ఒక డైరెక్టర్ గా అడుగుపెట్టి ఎన్నో మంచి




సినిమాలు చేయాలని పోరాటాల పురిటిగడ్డ వరంగల్ గడ్డ నుంచి అది సాధ్యమవుతుందని ప్రోత్సా హించడం జరిగింది . ఫిజియోథెరపిస్ట్ అసోసియేషన్ బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది పాల్గొన్నవారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ ఎన్ . డా . ఒడితల రాము గారు ఎల్ ఎన్ ..డా. శివరామకృష్ణ గారు ఎల్ ఎన్ ..డా. సురేష్ గారు, ఎల్ ఎన్ ..డా. ప్రకాష్ గారు, ఎల్ ఎన్ ..డా. క్రాంతి కుమార్ గారు, డా. రాజ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వినతిపత్రం ఇచ్చిన జాతీయ మాల మహానాడు నాయకులు

**అక్షర కలం/ ప్రతినిధి:**

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (జిల్లెల్లగడ్డ) లో తేదీ07-10-2025 మంగళవారం రోజున 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సానాది వివేక్ క్లాస్ రూమ్ వరండా ముందు అనుమానాస్పదంగా మృతి చెందడంతో, మృతుడి శరీరంపై మరియు సంఘటన జరిగిన స్థలం వద్ద అలాగే ఉపాధ్యాయులు చెబుతున్న సమాధానానికి పొంతన లేకపోవడం వలన విద్యార్థి తల్లిదండ్రులు హత్యగా భావించి ఇచ్చిన ఫిర్యాదును పారదర్శకంగా,వేగవంతం చేయాలని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈరోజు మృతుని కుటుంబ సభ్యులతో స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు , జిల్లా కలెక్టర్,%ూజూ, =ఱూ% కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తరువాత విద్యార్థి మృతుడు వివేక్ కు నివాళులు అర్పించి నిర్వహించిన ప్రెస్ మీట్ లో జాతీయ మాల మహానాడు



హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో పిల్లాడు భవిష్యత్తులో ప్రయోజకుడు అవుతాడని గురుకుల పాఠశాలలో చేర్పిస్తే పూర్తిగా అధ్యాపకుల నిర్లక్ష్యం వలన ఉదయం పూటనే క్లాస్ రూమ్ ఎదురుగా అనుమాదాస్పద స్థితిలో మృతి చెందడం, విద్యార్థి మృతి చెంది నాలుగు రోజులు గడుస్తున్న ఇప్పటివరకు విధులలో నిర్లక్ష్యం వహించి మృతికి కారణమైన ప్రధానోపాధ్యాయులపై గాని ఉపాధ్యాయులపై గాని ఎలాంటి చర్యలు తీసుకోకుండా, స్థానిక మంత్రి కూడా దళిత విద్యార్థి మృతి చెందిన ఘటన పట్ల పట్టించుకోకుండా ఉన్నాడని, తక్షణమే స్పందించి బాధిత మృతుని కుటుంబానికి 50 లక్షల ఎగ్జ్రేషియా ప్రకటించాలని, అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఈ మృతి పై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని, ఇకముందు హాస్టల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా తగు పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు స్థానికంగా ఉండి విద్యార్థుల పట్ల నియంత్రణతో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. బాధిత మృతుడి కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపట్టి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు, అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెన్న రాజు ఆధ్వర్యంలో వివేక్ చిత్రపటానికి పూలమాలవేసి నాయకులందరూ నివాళులర్పించారు. హుస్నాబాద్ జాతీయ మాలమహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు, జిల్లా మీడియా సెల్ ఇన్చార్జి జాల శ్రీనివాస్, హుస్నాబాద్ మండల నాయకులు దుంద్ర సుమన్, మ్యాకల శ్రీకాంత్,డ్యాగల సతీష్,సైదాపూర్ మండల నాయకులు వేరంగి సాయి కోహెడ మండల నాయకులు గుమ్మడి సాయి శ్రీరామ్ మరియు బాధిత మృతుడి బంధువులు బిళ్ళం రాములు, బోజు కనుకయ్య, బోజు నాని,బిళ్ళం కళ్యాణ్, సానాదుల మాధవన్, పాల్గొన్నారు.

## కుక్కలు ఉన్నాయి జాగర్త.



**అక్షర కలం,కొండమల్లేపల్లి.**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కుక్కల బెడద రోజురోజుకు పెరిగిపోతుంది. ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు. ఏ వీధిలో చూసిన కుక్కల గుంపు కనబడుతుంది. జాతీయ రహదారి పై కుక్కల గుంపు తిరుగుతుండడంతో వాహనదారులు భయపడుతున్నారు. ఈ మధ్యకాలంలో రోడ్లపై కుక్కలు వాహనదారులకు ఎదురుగా రావడం వల్ల కిందపడి ఆసుపత్రులో చేరిన వారు ఉన్నారు. శునకాల సంతతి నియంత్రించడానికి ప్రభుత్వంఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు తమకేమీ తెలియదు అన్నట్టు ఉంటున్నారు. రాత్రి వేళలో వీధుల్లో తిరుగుతూ వాటి అర్పులతో ప్రజలు భయపడుతున్నారు. పాఠశాలకు వెళ్లే పిల్లలు కుక్కల గుంపు చూసి భయపడుతున్నారు. కుక్కలతో ఇబ్బంది పడుతున్నాం. వీరమల్ల శేఖర్ కొండమల్లేపల్లి. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. చిన్నపిల్లలు బయటికి రావాలంటే భయపడుతున్నారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాడు.

## ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్ర హై కోర్ట్ ఆదేశాలమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసినందున ఈనెల 13 (సోమవారం) న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.

**నల్లగొండ, అక్టోబర్ 10 అక్షర కలం ప్రతినిధి :**

అందువల్ల సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించదల్చుకున్న వారు సోమవారం వారి దరఖాస్తులను నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సమర్పించవచ్చని ఆమె స్పష్టం చేశారు .జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## - 30 రోజుల లోపు సమాచారం ఇవ్వకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు.

- సంబధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయవచ్చు లేదంటే 25 వేలు జరిమాన వర్తింప చేయవచ్చు.
- తెలంగాణ రాష్ట్ర చీఫ్ సమాచార కమిషనర్ డా, చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి.
- 40 రోజులు గడువు ముగిసిన ఆర్ టి ఐ సమాచారం ఇవ్వని విద్యుత్ శాఖ డి ఈ.
- సత్తుపల్లి డివిజన్ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజినీర్ ఆపరేషన్ అధికారి నిర్లక్షవైకరి.

**అక్షర కలం/ సత్తుపల్లి:**

.ఖమ్మం జిల్లా సత్తుపల్లి డివిజన్ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజినీర్ ఆపరేషన్ వారికి 2005 సమాచార హక్కు చట్టం ప్రకారం ఐ ప్రభాకరరావు సెల్ 7013958751 ఖమ్మం నుండి 01/09/2025 న సమాచారం కోరనైనది అట్టి సమాచారాన్ని 40 రోజులు దాటినప్పటికీ ఇంతవరకు ఆ సమాచారం కి సంబంధించి సమాధానం లేదు సంబధిత అధికారికి సెరవాణి ద్వారా అడుగగా ఎప్పటి వరకు సమాచారం ఇస్తారు అని అడిగితే ఏదేదో పొంతన లేని సమాధానం చెపుతూ కొంత సమాచారం ఉంది కొంత లేదు అని సరియైన సమాచారం చెప్పకుండా ఫోన్ డిస్ కనెక్ట్ చేయడం జరిగింది.కొంత సమాచారం మాత్రమే మా వద్ద ఉందని చెపితే మీరు మీ ఉద్యోగులు విషయములో ఇంత నిర్లక్ష్యంగా ఎలా వ్యవహరిస్తున్నారు.సత్తుపల్లి డివిజన్ లో ఎంత మంది ఉద్యుగులు విధులు నిర్వహిస్తున్నారు?ఎంత మంది ఇప్పటి వరకు రిటైర్డ్ అయ్యారు,ఎంత మందిని సస్పెండ్ చేశారు ఇలాంటి వివరాలు లేకుండా మీరు డ్యూటీ చేస్తున్నారా ఒక ఆది కారిగా మీ పని తనానికి ఇదే నిదర్శనం అని తేట తెల్లం అవుతుంది.సకం మాత్రమే వివరాలు ఉంటే మిగతా సకం ఏమైందని ఏ పోలీస్ స్టేషన్ లోనైన గతములో ఉద్యోగులు ఫైల్ పోయిందని ఆధారాలు ఉన్నాయా?ఒక కంప్లైంట్ ఇచ్చిన దాఖలాలు తదితర వివరాలు మీ వద్ద ఉన్నాయా? ఏ ఆధారంతో పూర్తిగా లేవని చెపుతున్నారు సమాచారం ఇవ్వని మీ పైన పోలీస్ స్టేషన్ లో మీపై ఎందుకు పిర్యాదు చేయకూడదు, రాష్ట్ర కమిషనర్ చెప్పిన విధంగా చట్టపరమైన చర్యలు,రాష్ట్ర కమిషన్ కి పిర్యాదు ఎందుకు చేయకూడదు ఈ విషయాలన్నీ పత్రిక ముఖంగా ప్రజలందరికీ మీ అసమర్థత ను మీ పని తనాన్ని తెలిపేందుకు పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాని వారు తెలిపారు.2004 అక్టోబర్ లో పెనుబల్లి సమీపములో 33 కే వి లైన్ లో ఒక జూనియర్ లైన్ మ్యాన్ ను షుమారు విద్యుత్ శాఖ లో ఇద్దరు ఏ ఈ లు,లైన్ ఇన్స్పెక్టర్,లైన్ మ్యాన్,4 గురు జూనియర్ లైన్ మ్యాన్ లు కలసి రాయుడు పాలెం లైన్ లో ఫాల్ట్ వస్తే, అందరూ అక్కడికి వెళ్ళి బాగా మద్యం సేవించి ఒక లైన్ క్లియర్ తీసుకొని వేరే లైన్ లోకి సత్తుపల్లి లైన్ లోకి ఎక్కించి ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న సంఘటన నిజముకాదా? ఈ సంఘటనలో సత్తుపల్లి డివిజన్ కి సంబంధించి డివిజనల్ ఇంజినీర్ ఆపరేషన్ వారికి ఈ సంఘటన ఎలా జరిగింది ఆ 7 గురుపైన ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని 2005 సమాచారం హక్కు చట్టం ద్వారా సమాచారం కోరైతే అట్టి సమాచారం ఇంతవరకు ఇవ్వలేదని వారు ఆవేదన వెలిబుచ్చారు, సరి అయిన సమయములో ఇవ్వని కారణంగా పత్రిక ముఖంగా పైన పేర్కొన్న చర్యలకు మీరే బాధ్యులుగా వ్యవహరించాలని తెలియపరచడం జరిగింది.

# ఓట్ల చోరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం:

## రాష్ట్ర టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ , డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి:





**హైదరాబాద్: అక్టోబర్ 10,( అక్షర కలం):**

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ చౌరస్తాలో ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది. ఎన్నికల సంఘం బిజెపి కనుసన్నల్లో పనిచేస్తుందన్నారు. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా ప్రజలందరూ ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ ఉద్యమంలో భాగం కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పి ఛైర్మన్ శ్రీమతి తీగల అనిత రెడ్డి, గాయత్రి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతిశ్రీ కవితబాల్ రెడ్డి, మీర్పేట్ మహిళ అధ్యక్షురాలు సుగుణ రెడ్డి, పద్మశ్రీ,అరుణ పద్మా రెడ్డి, రంగారెడ్డి జీల్లా మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షుడు బైగల్ల ఓం ప్రకాశ్, సురేందర్, సంతోష్ కుమార్, పల్లె పాండు, రాజేందర్, సుధాకర్, వీరన్న, సురేష్, యాదిరెడ్డి, పైల శేఖర్ రెడ్డి, పరుశురాం, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా బావోజు సిద్దేశ్వర చారి, సుభాష్ రెడ్డి మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండు రోజులపాటు కరెంట్ అంతరాయం....

## – మెదక్ విద్యుత్ శాఖ ఏడీఈ మోహన్ బాబు...

మెదక్, అక్టోబర్ 10 (అక్షర కలం):–

నేడు, రేపు మెదక్? పట్టణం, మెదక్?, హవేళీ ఘనపూర్?, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం సబ్?స్టేషన్?లో మరమ్మతులు, ట్రీ కటింగ్?, కరెంట్? తీగల మార్పులు పట్టణ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు చర్యలు మెదక్? విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్? బాబు ప్రజలకు మరింత నాణ్యమైన, అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు సబ్?స్టేషన్ల?లో మరమ్మతులు, విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్ల మరమ్మతులు, ట్రాన్స్?ఫార్మర్ల వద్ద ఫెన్సింగ్?, కరెంట్? తీగల మార్పులతో పాటు ట్రీ కటింగ్? తదితర పనులు చేపట్టనున్న దృష్ట్యా జిల్లా కేంద్రమైన మెదక్? పట్టణంతో పాటు మెదక్?, హవేళీ ఘనపూర్?, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల్లో శనివారం, ఆదివారం (ఈనెల 11, 12వ తేదీల్లో) రెండు రోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్? విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్?బాబు, మెదక్? పట్టణ, హవేళీ ఘనపూర్? మండల ఏఈ నవీన్, మెదక్?, చిన్నశంకరంపేట, పాపన్నపేట మండలాల ఏఈలు రాజ్?కుమార్?, దినకర్?, నర్సింలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా ఆయా మండలాల్లోని సబ్?స్టేషన్లలో మరమ్మతులు, ట్రాన్స్?ఫార్మర్ల మెయింటెనెన్స్?, ట్రీ కటింగ్?తో పాటు విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్లకు ఫెన్సింగ్?, కరెంట్? తీగలను మార్చాల్సిన అవసరం ఉన్నందున ఈ అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ మోహన్? బాబు, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో మెదక్? పట్టణ ప్రజలు, రైతులు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్? బాబు, ఏఈలు నవీన్, రాజ్?కుమార్?, దినకర్, నర్సింలు కోరారు.

# మనసు మంచిగా ఉన్నప్పుడేమానసికంగా, ఆరోగ్యంతో దృఢంగా ఉంటాం

## లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్

**నల్లగొండ అక్టోబర్ 10 అక్షర కలం ప్రతినిధి :**

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసిక ఆరోగ్య శ్రేయస్సు అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఎన్జీ కళాశాల లో లయన్స్ క్లబ్ లు, వాకర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ర్యాలీ ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ మనం మన శరీర







ఆరోగ్యం కోసం వ్యాయామం చేస్తాము మంచి ఆహారం తింటాము అదేవిధంగా మన మనసుకు కూడా ఆరోగ్యంగా ఉండడానికి మనసు బాధను ఒత్తిడిని ఆందోళన చెందకుండా ఉండాలని అన్నారు. నిద్ర, వ్యాయామము, మంచి ఆహారము మనసుకు నచ్చిన పనులు చేయడము ఇవన్నీ మానసిక ఆరోగ్యాన్ని కాపాడడానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రపంచంలో మానసిక ఒత్తిడికి గురై ప్రతి నాలుగు సెకండ్లకు ఒక ఆత్మహత్యకు గురవుతున్నారని, భారతదేశంలో ప్రతి ఏడు నిమిషాలకు ఒకరు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. లైన్స్ క్లబ్ల ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా లయన్స్ క్లబ్ ద్వారా 300 జతల కంటి కార్నియాలు సేకరించామని, 50 వేల మందికి దృష్టి, మధుమేహ స్క్రీనింగ్ చేశామని, రెండు లక్షల 55 వేల మందికి 7 సెంటర్లలో మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కుటుంబ సభ్యులకు అల్పాహారము, ప్రభుత్వ మెడికల్ కళాశాలకు 6 మృతదేహాలను అందజేశామని, యువ వికాస్ ప్రోగ్రాం ద్వారా సుమారు50వేల మంది విద్యార్థులను చేరుకొని పర్యావరణ కార్యక్రమంలో భాగంగా సుమారు 15 వేల మొక్కలు నాటామని అన్నారు. సమాజంపై దీర్ఘకాల ప్రభావం చూపుతూ మానసిక ఆరోగ్య సమాజాలను నిర్మించడంలో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఈ దృఢ సంకల్పంతో ఉందని అన్నారు. ఈ మెగా ర్యాలీలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్, కోఆర్డినేటర్ బాచుపల్లి రవీందర్రావు. ఉప గవర్నర్ లయన్ కె వి ప్రసాద్ .జిల్లా రెండవ ఉప గవర్నర్ సతీష్ కుమార్ కోడె. జిల్లా జిఎస్టి కోఆర్డినేటర్ బాచుపల్లి రవీందర్రావు. నిమ్మల పిచ్చయ్య ,అశోక్ ఎర్ర మాద, ఆనందపు ఆదినారాయణ ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి ఏదుల అంజిరెడ్డి డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు డాక్టర్ హరినాథ్ కడిమి డాక్టర్ రాజిరెడ్డి లావు డాక్టర్ సుబ్బారావు, బి గానూతల సత్యనారాయణ రెడ్డి, మామిడి పద్మ, బండారు పుష్ప, యాస సరళ, కోట సరిత ,జిల్లా ఇందిరా, పుట్టా వెంకన్న, జిల్లా దశరథ, బండారు రామలింగం, మారబోయిన చంద్రశేఖర్,వివిధ క్లబ్బుల ప్రెసిడెంట్లు, పాల్గొన్నారు.

# వంతెన తాత్కాలిక పునరుద్ధరణకు అంచనాలు రూపొందించి సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ అక్టోబర్ 10 అక్షర కలం ప్రతినిధి :**

శుక్రవారం ఆమె నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డితో కలిసి పేరూరు గ్రామ శివారులో తెగిపోయిన వంతెనను పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులు,







గ్రామస్తులతో వివరాలను అడిగి తెలుసుకున్న తర్వాత కలెక్టర్ మాట్లాడుతూ వంతెన తెగిపోవడం వల్ల ప్రజల రవాణాకు,రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే తాత్కాలిక చర్యలు చేపట్టాలని,ఇందులో భాగంగా పేరూరు వంతెనకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు అంచనాలు రూపొందించాలని, అలాగే శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కాగా 40 సంవత్సరాల కు పూర్వం నిర్మించిన ఈ వెస్టడ్ కాజ్ వే పై అటువైపు నుండి మదారి గూడెం, ఇటువైపు పేరూరు గ్రామాలను కలుపుతుంది .అయితే చుట్టుపక్కల ఉన్న ఏడేనిమిది గ్రామాల ప్రజలు కూడా ఈ వంతెన తెగిపోవడం కారణంగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా ,ఆమె స్థానిక శాసనసభ్యులతో కలిసి వంతెనను పరిశీలించి తక్షణ చర్యలకు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం హాలియా తహసిల్దార్ కార్యాలయంలో ఇదే విషయంపై మరోసారి శాసన సభ్యులతో కలెక్టర్ చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాత్కాలిక వంతెనకు తక్షణ చర్యలు చేపట్టాలని శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి,సంక్షే మ కార్యక్రమాలపై చర్చించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేందర్,డి ఈ సతీష్,ఏ ఈ సాయి రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి,తహసిల్దార్ రఘు, ఎంపీడీవో సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, అక్టోబర్ 10 అక్షర కలం ప్రతినిధి :**

శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఎస్ఎల్ బిసీ కాలనీలోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనకి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు సరిపోయినన్ని నిధులు మంజూరు చేసినప్పటికీ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో సరైన వసతులు లేని కారణంగా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులపై కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ,భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డీవోలు వారి పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మిఖంగా తనిఖీ చేయాలని, ఎక్కడైనా సౌకర్యాలు లోపించినట్లయితే తక్షణమే సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్స్ ద్వారా సౌకర్యాలు కల్పించడమే కాకుండా, భవిష్యత్తులో పొరపాట్లు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, తదితరులు ఉన్నారు.









Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955